
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 10-2-2026 పేజీ :16


"ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు శాఖ గ్రంథాలయం ఒక ఆశాజ్యోతి. ఇంట్లో చదువుకునే వాతావరణం లేకపోవడం, సరైన విద్యుత్ సదుపాయం లేకపోవడం, ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రైవేట్ లైబ్రరీలకు వెళ్లలేని యువత ఈ ప్రభుత్వ గ్రంథాలయంపైనే పూర్తిగా ఆధారపడుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడే కూర్చుని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఎందరో ఉన్నారు. అలాంటి గ్రంథాలయం శిథిలావస్థకు చేరడం అంటే, పరోక్షంగా వందలాది యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టినట్లేనని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. పుస్తకాలు లేవంటే కొనుక్కోవచ్చు, కానీ చదవడానికి భద్రమైన స్థలం లేకపోతే ఎలా?అని యువత ప్రశ్నిస్తోంది.ఏళ్ల తరబడి పట్టించుకోని అధికారులు స్థానికుల మాటల్లో చెప్పాలంటే,ఈ గ్రంథాలయం సమస్య కొత్తది కాదు.



# నిర్లక్ష్యం బాధ్యత ఎవరిది?

## చదువుకోడానికి వచ్చాం... ప్రాణాలపై భయం!

02

- జ్ఞాన మందిరానికి శాపం
- కూలిపోతుందేమోనన్న భయంతో గ్రంథాలయంలో చదువులు
- నిర్లక్ష్యానికి బలైపోతున్న యువత భవిష్యత్తు
- ఏళ్ల తరబడి మరమ్మతుల్లేక శిథిలంగా మారిన భవనం
- వర్షం పడితే గ్రంథాలయంలో నీరు దృశ్యం
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం
- చిన్నపాటి మరమ్మతులకే నోచుకోని జ్ఞాన మందిరం
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరి మీద?
- సామాజిక ప్రభావం పేద విద్యార్థుల ఆశాజ్యోతి ఆరిపోతోందా?
- యువత భవిష్యత్తుపై నిర్లక్ష్యపు నీడ
- డిజిటల్ యుగంలోనూ వెనుకబడ్డ వాంకిడి గ్రంథాలయం
- మౌలిక సదుపాయాల లేకపోవడం వల్ల ఇబ్బందులు
- ముందస్తు చర్యలు లేకపోతే ప్రమాదం తప్పదా?
- జ్ఞానానికి నిలయమైన గ్రంథాలయం నిర్లక్ష్యానికి బలి
- యువత భవిష్యత్తు గోడల పగుళ్లలో చిక్కుకుపోయిందా?భవనం కూలేలోపే మేలుకోండి!

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి)

## హోరా హోరీగా ముగిసిన

# పుర పోరు

- ప్రధాన పార్టీలకు రెబల్స్ భయం
- మున్సిపల్ కార్యాలయాల పై జెండా ఎగుర వేసేదెవరో
- కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీల పోటా పోటీ ప్రచారం
- పార్టీలకు ధీటుగా హోరెత్తించిన స్వతంత్రులు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ముఖ్య నాయకులు ప్రచారానికి దూరం
- తూర్పు జిల్లా పై బిజెపి ప్రత్యేక ఫోకస్
- ప్రచారానికి పెద్దలను దించిన బిజెపి, ఎంఐఎం



12

## ఎన్నికల నియమాలు పాటించాలి

- ఎన్నికలలో ఓటుకు మద్యం, నగదు, బహుమతులు ఇచ్చిన తీసుకున్న నేరమే
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయవద్దు
- పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉంది
- ఎన్నికల సమయంలో గుమి గుడి ఉండడం నిషేధం
- ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విస్పక్షపాతంగా నిర్వహించడం లక్ష్యం
- కూలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 100 మీటర్లు 200 మీటర్లలో నియమ నిబంధనలు పాటించాలి
- ఎలాంటి పంపిణీ సమాచార మైనా డైల్ 100 ద్వారా తెలియజేయండి
- రాంనగర్, బొక్కలగుడ, అబ్దుల్లా చౌక్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు
- ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక

14

# నిర్లక్ష్యం బాధ్యత ఎవరిది?

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** గత ఎన్నో ఏళ్లుగా పైకప్పు లీకేజీలు, గోడల పగుళ్లు, విద్యుత్ సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ముందు చిన్నచిన్న మరమ్మతులు చేసినా, అవి కేవలం కంటి తుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయని విమర్శిస్తున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి నిధులు వస్తున్నాయా?వస్తే అవి ఎక్కడ ఖర్చవుతున్నాయన్నది ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు. నిర్వహణ లోపం, పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పుస్తకాల సంరక్షణపై శూన్య శ్రద్ధ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు ప్రజాధనంతో కొనుగోలు చేసినవే. వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదే. కానీ వర్షపు నీటితో పుస్తకాలు తడిసి, చిరిగిపోతున్నా ఎలాంటి రక్షణ చర్యలు కనిపించడం లేదని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని అరుదైన పుస్తకాలు, పాత ఎడిషన్లు పూర్తిగా నాశనం అయ్యాయని, అవి తిరిగి లభించకపోవచ్చని విద్యార్థులు చెబుతున్నారు. ఇది కేవలం పుస్తకాల నష్టం మాత్రమే కాకుండా, జ్ఞానానికి జరిగిన నష్టమని వారు అభిప్రాయపడుతున్నారు.




### డిజిటల్ యుగంలోనూ వెనుకబాటు

ప్రపంచం మొత్తం డిజిటల్ లైబ్రరీల వైపు అడుగులు వేస్తుంటే, వాంకిడి శాఖ గ్రంథాలయం మాత్రం కనీస మౌలిక సదుపాయాలకే నోచుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. కంప్యూటర్లు, ఇంటర్నెట్ సదుపాయం వంటి ఆధునిక వసతులు ఏర్పాటు చేయడం మాట అటుంచితే, ఉన్న పుస్తకాలను కూడా కాపాడలేని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ డివైడ్‌ను తగ్గించాల్సిన ప్రభుత్వ లక్ష్యాలకు ఇది విరుద్ధమని విద్యావేత్తలు అంటున్నారు. గ్రంథాలయాన్ని ఆధునీకరిస్తే వాంకిడి మండల యువతకు కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని వారు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల ఇబ్బందులు గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. భవనం శిథిలావస్థలో ఉండటంతో భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సరైన మరుగుదొడ్లు లేకపోవడం, వెలుతురు కొరత ఉండటం వల్ల ఎక్కువసేపు గ్రంథాలయంలో ఉండలేకపోతున్నారని తెలిపారు. ఇది విద్యను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధమని పలు సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. గ్రంథాలయ సిబ్బంది ఆవేదన గ్రంథాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజూ ఇదే భవనంలో విధులు నిర్వహించాల్సి వస్తోందని, తమ భద్రతపైనా భయం ఉందని వారు చెబుతున్నారు. పై అధికారులకు పలుమార్లు సమస్యను తెలియజేసినా, స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయం పరిస్థితిపై స్థానిక ప్రజాప్రతి నిధులు స్పందించకపోవడం మరో విమర్శకు దారి తీస్తోంది. ఎన్నికల సమయంలో విద్య, యువత అభివృద్ధి అంటూ హామీలు ఇస్తున్న నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనం పాటిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకపోతే, పెద్ద అభివృద్ధి మాటలు ఎలా నమ్మాలన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిర్లక్ష్యం కొనసాగితే అనర్థాలు తప్పవు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే, వర్షాకాలంలో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాత భవనాలు కూలిపోయిన ఘటనలు రాష్ట్రంలో గతంలో ఎన్నో జరిగాయని గుర్తు చేస్తున్నారు. అటువంటి పరిస్థితి వాంకిడిలో పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. స్థానికులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఒకే మాట చెబుతున్నారు. గ్రంథాలయానికి తక్షణమే మరమ్మతులు, పుస్తకాల సంరక్షణకు ప్రత్యేక చర్యలు, వెలుతురు, ఫర్నిచర్, భద్రత మెరుగుదల ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి ఇవి అమలైతేనే వాంకిడి శాఖ గ్రంథాలయం మళ్లీ జ్ఞాన మందిరంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాంకిడి శాఖ గ్రంథాలయం పరిస్థితి ఒక భవనం సమస్య మాత్రమే కాదు, ఇది యువత భవిష్యత్తు సమస్య, ఇది విద్యపై ప్రభుత్వ దృష్టికి పరీక్ష, ఇది నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే చరిత్రలో మంచి ఉదాహరణగా నిలుస్తారని భావించారు. లేకపోతే, ఈ జ్ఞాన మందిరం కూడా నిర్లక్ష్యపు శిథిలాల జాబితాలో మరింతగా చేరిపోతుందన్న ఆందోళన,భయం పాఠకుల్లో, ప్రజల్లో వ్యక్తమవుతోంది. భవనం శిథిగతులు మారుతాయో లేదో అనేది ప్రశ్నార్థక గమనార్హం!.

## వేంపల్లి 15వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మద్దతు



**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 15వ డివిజన్ వేంపల్లి లో నిర్వహించిన భారీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థి చింతపండు శ్రీనివాస్ చేతి గుర్తుకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శాంతి భద్రతల సమస్య లేకుండా పూర్తిస్థాయిలో భద్రత

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఎస్పీ నితిక పంత్ పరిశీలించారు. అనంతరం ఆసిఫాబాద్ లోని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికలు, ఉర్దూ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలను సందర్శించారు. పోలింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలు, భద్రతపై పోలీస్ అధికారులతో చర్చించారు. కౌంటింగ్ రోజు కౌంటింగ్ కేంద్రం వద్ద రోడ్లు, కళాశాల ఆవరణలో ఇతరులు ఉండకుండా జాగ్రత్త పడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి శాంతి భద్రతల సమస్య లేకుండా పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గజానంద్ తదితరులు ఉన్నారు.

## క్యాతనపల్లి రెండో వార్డులో పుల్లూరి తిరుమల కళ్యాణ్ ఇంటింటి ప్రచారం

**భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరిన అభ్యర్థి**

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 9 ప్రజా జ్యోతి :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో వార్డులో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్లూరి తిరుమల కళ్యాణ్ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ఆశీర్వాదం కోరుతున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నిర్వహిస్తున్న ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీగా సేవలందించిన పుల్లూరి కళ్యాణ్ తన పదవీకాలంలో రెండో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు, కాలువల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు చేపట్టి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేశానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించడం తన ప్రత్యేకత అని తెలిపారు. మళ్లీ రెండో వార్డు కౌన్సిలర్‌గా గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా మరింత పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, పేదల సంక్షేమ పథకాల అమలు, యువతకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలు అభివృద్ధి, సేవా దృక్పథాన్ని గుర్తించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో రెండో వార్డులో రాజకీయ వేడి పెరుగుతున్న తరుణంలో పుల్లూరి తిరుమల కళ్యాణ్ ప్రచారం కీలకంగా మారింది. ఈనెల 11 తారీఖున రెండవ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పుల్లూరి తిరుమల కళ్యాణ్ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డుపై సీఎం స్పష్టతకు హర్షం

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం పట్ల సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల " మెడికల్ బోర్డు" రద్దయ్యిందన్న ఆరోపణలు అవాస్తవమని, మెడికల్ బోర్డు యథావిధిగా కొనసాగ ుతుందని, కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగబోదని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనతో కార్మికుల్లో స్పష్టత ఏర్పడింది. సింగరేణిలో కారుణ్య నియామకాల కింద, వివిధ అనారోగ్య కారణాలతో మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్‌గా ప్రకటించబడిన కార్మికుల వారసులకు అనగా కొడుకు, కూతురు, కోడలు, అల్లుడు వంటి అర్హత గల వ్యక్తులకు వారసులుగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానం 2017లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయంతో ప్రారంభమై కొనసాగుతోంది. అయితే గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు ప్రక్రియ నిలిచిపోవడంతో కార్మికుల్లో ఆందోళన మొదలైంది. తమ వారసులకు ఉద్యోగాలు వస్తాయో లేదోనన్న భయం పెరిగింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు ప్రారంభించాయి. మెడికల్ బోర్డు రద్దు చేశారని, కార్మికులకు అన్యాయం జరుగుతోందని చేసిన ప్రచారం కోల్‌బెల్ట్ ప్రాంతాలైన ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, రామగుండం ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా కార్మికుల ,వారి కుటుంబాల ఓట్లు పడే విషయంలో నష్టం కలిగించే స్థాయికి చేరింది. దీంతో అప్రమత్తమైన కోల్‌బెల్ట్ ప్రాంత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అనంతరం భూపాలపల్లి ఏరియాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ బోర్డు రద్దు కాలేదని ప్రకటించడంతో సింగరేణి కార్మికుల్లో సంతృప్తి వ్యక్తమైంది. ఇక ఎన్నికల అనంతరమైనా ముఖ్యమంత్రి హామీ మేరకు తాత్కాలికంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు పూర్తిస్థాయిలో తిరిగి




ప్రారంభమవుతుందా లేదా అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది. గతంలోనూ, ఇటీవల కూడా సింగరేణి యాజమాన్యం తరపున కొందరు అధికారులు ఈ మెడికల్ బోర్డు కొనసాగింపుపై స్పష్టత ఇవ్వకుండా ఆచితూచి మాట్లాడటం కార్మికుల్లో సందేహాలను పెంచింది. ఇదిలా ఉండగా, బొగ్గు నిల్వలు తరిగిపోవడంతో కొన్ని గనులు మూతపడటం, గత కొన్ని దశాబ్దాలుగా కొత్త గనులు ప్రారంభం కాకపోవడం వల్ల సింగరేణిలో కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఒకప్పుడు లక్షకు పైగా ఉన్న కార్మికుల సంఖ్య ప్రస్తుతం సుమారు 40 వేలకు పడిపోయింది. కార్మికుల సంఖ్య తగ్గినా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఏడాది బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతూ పోవడం వల్ల మిగిలిన కార్మికులపై భారం పెరుగుతోందని విమర్శకుల అభిప్రాయం. సింగరేణిలో 51 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వానిదే కాగా, 49 శాతం వాటా కేంద్ర ప్రభుత్వానిది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా కొత్త గనుల ఏర్పాటు, నూతన ఉద్యోగాల సృష్టి దిశగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఏది ఏమైనా, నిలిచిపోయిన మెడికల్ బోర్డు అంశంపై ముఖ్యమంత్రి స్పందించి స్పష్టత ఇవ్వడంతో ఒక పెద్ద సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించిందని సింగరేణి కార్మికులు భావిస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే ఉపసంహరించాలి

- ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఫిబ్రవరి 12, 2026న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జాక్ ) సోమవారం నాయకులు డిమాండ్ చేశారు. గోలేటి వర్క్‌షాప్, గోలేటి జీఎం



కార్యాలయాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్లకు అనుకూలంగా ఈ లేబర్ కోడ్‌లు రూపొందించబడ్డాయని, వీటి అమలుతో ఉద్యోగ భద్రత, వేతన భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కాంట్రాక్టు విధానాన్ని విస్తరించి కార్మికులను అసురక్షిత స్థితిలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రైవేటీకరణకు అడ్డుగా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా మారిందని ఆరోపించారు. ఇప్పటికే నవరత్న, మహారత్న సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిందని, బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతో పాటు సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే ఈ విధానాలు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్ ద్వారా గుర్తించిన బొగ్గు నిల్వలను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి. రాజబాబు, శివారెడ్డి, భోగె రవీందర్, టిఎన్‌టియుసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ టీ. మనీ రామ్ సింగ్, జి. దుర్గయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎండి. చాంద్ పాషా, బండారి తిరుపతి, అంబాల మహేందర్, ఎన్నాం శంకర్, నీరుగంటి రాజన్న, ఎం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి ఈ రోజు బ్లాక్ డే

- ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** భారత ప్రజాస్వామ్యానికి ఈ రోజు బ్లాక్ డే అని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ తీవ్రంగా సోమవారం వ్యాఖ్యానించారు. గౌరవ స్పీకర్ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ కి మాట్లాడేందుకు అనుమతి ఇచ్చినా, బీజేపీ సభ్యులు కావాలని అడ్డంకులు సృష్టించి, భారత్‌చైనా సరిహద్దులో జరిగిన నిజాలను దేశ ప్రజలకు తెలియకుండా చేశారని



ఆయన ఆరోపించారు. "ప్రతిపక్ష నేత దేశం ముందు నిజాలు చెప్పకుండా బీజేపీ కావాలని అడ్డుకుందని, ఇది ప్రజాస్వామ్య హక్కులపై నేరుగా జరిగిన దాడి అని వంశీ కృష్ణ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో ఏం మాట్లాడాలో, ప్రతిపక్ష నేత ఏం మాట్లాడకూడదో కూడా నిర్ణయించే స్థాయికి దిగజారారని విమర్శిస్తూ, ఇది ఘోరమైన ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అన్నారు. ప్రతిపక్ష నేతకు మద్దతుగా నిలిచినందుకే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గం అని ఆయన ఆ చర్యను ఖండించారు. "మోదీ ప్రభుత్వ ఆదేశాల మేరకే స్పీకర్ వ్యవహరించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.దఈ అన్యాయంపై మేము పార్లమెంట్‌లోనే కాదు, ప్రజల మధ్య కూడా పోరాడతామని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో భారత్‌చైనా ఘర్షణ, ఆపరేషన్ సిందూర్ అంశాలు ప్రస్తావించినప్పటికీ, ఆ తరువాత జరిగిన కీలక ఘటనను బీజేపీ ప్రభుత్వం కావాలని దాచాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. "వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన 'బ్రాండ్ మోదీ', 'హౌడీ మోదీ' వంటి తప్పుడు ప్రతిష్ఠ దెబ్బతింటుందనే భయంతో నిజాన్ని దాచుతున్నారని, కానీ నిజం బయటకు వస్తుందని, నిజమే గెలుస్తుందని ఎంపి అన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా

- శివరాత్రి గుడిగుట్ట జాతర గోడ ప్రతుల ఆవిష్కరణ
- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గుడిపేట్ గ్రామంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న గుడిగుట్ట జాతరకు సంబంధించిన గోడ ప్రతులను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ విడుదల చేశారు. ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ శివరాత్రి గుడిగుట్ట జాతర గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.అలాగే జాతర నిర్వహణలో శాంతి భద్రతలు, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ఆలయ కమిటీ సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ఐక్యత మరింత బలపడుతుందని, యువత సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత**

**కాగజ్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** 2వ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం కాగజ్ నగర్ పట్టణంలోని డి.ఎ.వి. పాఠశాలలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాగజ్ నగర్ మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి, సామాగ్రి పంపిణీ సిబ్బందికి భోజన వసతులు, ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ లో సి సి కెమెరాలు, బందోబస్తు కల్పించాలని, ఈ నెల



13వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో సిసి కెమెరాలు, వీడియోగ్రఫీ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, తహసిల్దార్ మధుకర్, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు


# మంచిర్యాల మున్సిపల్ లో ఎన్నికల ప్రచారానికి తెర

- మూగబోయిన మైకులు ..బంద్ అయిన ఆటోల మీద ప్రచారం
- మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల్లో ఉత్కంఠ వాతావరణం

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సోమవారం తెర పడింది. మైకులు మూగబోయాయి .బంద్ అయిన ఆటోల మీద ప్రచారం. మంచిర్యాల మున్సిపల్ అన్ని డివిజన్ లతో ఉత్కంఠ నెలకొంది . మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అధికారికంగా సోమవారం తెరపడింది. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, అలాగే తొలిసారిగా ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో గత కొన్ని రోజులుగా మైకుల హోరుతో , పాదయాత్రలు, సభలు, సమావేశాలతో ఎన్నికల వాతావరణం హీట్ ఎక్కింది. వాడ,వాడల్లో సాగిన ప్రచారం ప్రచార సమయం ముగిసే చివరి నిమిషం వరకు జోరుగా కొనసాగింది. ప్రచారం చివరి రోజు అయిన సోమవారం చాల చోట్ల డప్పులతో, బ్యాండు మేళాలతో ,దీపావళి టపాకాయలను కాలుస్తూ ప్రచారాన్ని అదర హో అంతో అబ్బుర పరిచారు . ఈ కార్యక్రమాలతో చివరి బహిరంగ ప్రచారాన్ని వాడుకుని ఓటర్లను ఆకట్టుకునే చివరి ప్రయతనాన్ని కూడా వదలి పెట్టలేదు . ఇక ప్రచారానికి బ్రేక్ పడడంతో మైకుల శబ్దాల నుంచి ఉపశమనం లభించిందని పలువురు ప్రజలు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

**బహిరంగ ప్రచారం ముగియడంతో ఇప్పుడు రహస్య ప్రచారం షురూ..!!**

అయితే బహిరంగ ప్రచారం ముగియడంతో ఇప్పుడు రహస్య ప్రచారానికి రాజకీయ పార్టీలు తెరలేపినట్లు చర్చ సాగుతోంది. డబ్బు, మద్యం, బహుమతులు, చీరల పంపిణీ వంటి తాయిలాల వ్యవహారాలు మౌనంగా జరుగుతు న్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు సాగిన ప్రచార సరళిని బట్టి తమ గెలుపు నల్లేరు నడకేనని కొందరు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తుండగా, పోలింగ్ రోజు వాతావరణం మారి ఓటర్ తీర్పు తమకు అనుకూ లంగా వస్తుందన్న ఆశతో మరికొందరు ఎదురు చూస్తున్నారు. తొలిసారి ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంత స్థాయిలో ప్రచార హోరు గత ఎన్నికల్లో ఎప్పుడూ చూడలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాత్రి, పగలు తేడా లేకుండా ప్రచారంను నిర్వహించాయి. కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు సైతం ప్రచారంలో పాల్గొనడం ప్రజల దృష్టిని ఆకర్షించింది.




మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోటీ ప్రస్తుతం ఉత్కంఠ స్థాయికి చేరింది. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్టుగా ఢీకొంటుండటంతో ఫలితాలపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా మేయర్ పదవి బీసీ వర్గానికి కేటాయించబడటంతో, ఏ పార్టీకి చెందిన బీసీ అభ్యర్థి మేయర్ అవుతారన్న అంశం రాజకీయ పార్టీలతో పాటు ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది. పూర్తి మెజార్టీ ఒక పార్టీ కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నప్పటికీ, ఒకవేళ హంగు ఏర్పడితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. అటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తుల రాజకీయాలు తెరపైకి వచ్చే అవకాశం ఉందన్న ఊహాగానాలు సాగుతున్నాయి. ఇప్పటికే బీజేపీ నేతలు కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య అవగాహన ఉందని ఆరోపి స్తుండగా, కాంగ్రెస్ నేతలు బీజేపీబీఆర్ఎస్ మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందని విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్‌బీజేపీ ఒకటేనని ప్రత్యారోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకవేళ హంగు ఏర్పడితే ఎవరు ఎవరితో చేతులు కలుపుతారు...? మేయర్ పీఠం ఎవరికి దక్కుతుంది...? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రాజకీయాల్లో ఎత్తులు, పైఎత్తులు సహజమే కాబట్టి ఎప్పుడు ఏ క్షణంలో ఏ నిర్ణయం వెలువడుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా, ఓటర్ దేవుళ్ల తీర్పే తుది నిర్ణయం కానుంది. ఒక పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చేలా ప్రజలు ఓటు హక్కును వినియోగిస్తే హంగు, పొత్తుల, కొనుగోలు లాంటి గందరగోళానికి తావు ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సాయి కుంటలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత గారి ఆదేశాల మేరకు సాయి కుంటలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బీసీ హాస్టల్ , జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, వేడి ఆహార పదార్థాల వినియోగం, శుభ్రమైన తాగునీటి వినియోగం, చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి కీటక జనిత వ్యాధులపై వివరించి, దోమలు పుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిసిడిఓ లావణ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశ్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీ హెచ్ డి పట్టా మరియు గోల్డ్ మెడల్ అందుకున్న కలమడుగు వాసి.

**జన్నారం,ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్ దంపతుల కుమారుడు బొంతల మధుకర్ హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీ హెచ్ డి పూర్తి చేసి పట్టా మరియు గోల్డ్ మెడల్ అందుకున్నాడు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ వి రాములు మార్గదర్శకత్వంలో రబీ, మొక్క జొన్న పంటపై వివిధ నీటి పారుదల పద్ధతులు, కలుపు నియంత్రణ, డ్రోన్ తో మందులు ఎలా పిచికారి చేయాలో లోతుగా అధ్యయనం చేశాడు. హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో టాటా కార్న్ ల్ ఇన్స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ యూఎస్ఏ కార్న్ ల్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రభు ఎల్ పింగళి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య ల చేతుల మీదుగా పీ హెచ్ డి పట్టా మరియు గోల్డ్ మెడల్ అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



# నేడే..అత్యంత!ప్రతిష్టాత్మకంగా శ్రీ హనుమాన్ మందిరం ప్రారంభోత్సవం

- సరండిలో ఫిబ్రవరి 10న శ్రీహనుమాన్ మందిరం వీర హనుమాన్,రామమయంగా ప్రారంభోత్సవం
- భక్తిశ్రద్ధలతో ముస్తాబైన నూతన ఆలయండ ఏర్పాట్లు పూర్తి
- స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు
- గ్రామంలో నెలకొన్న భక్తి వాతావరణం
- భారీ ఫ్లెక్సీలతో భక్తులకు ఆహ్వానం
- ఉదయం నుంచే పూజా కార్యక్రమాల ప్రారంభం
- అన్నదానం, ప్రసాద వితరణకు ప్రత్యేక ఏర్పాట్లు
- యువకులు, గ్రామ పెద్దల సేవాభావం
- భక్తులతో కిటకిటలాడనున్న నూతన ఆలయ ప్రాంగణం
- భక్తి, విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా మారిన సరండిలో వెలసిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం
- ఆధ్యాత్మిక కేంద్రంగా మారిన ఒక గ్రామ దేవాలయం





**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** తెలంగాణ గ్రామీణ జీవనంలో దేవాలయానికి ఉన్న స్థానం చాలా ప్రత్యేకం. అది కేవలం ప్రార్థనల స్థలం మాత్రమే కాదు గ్రామ సమాజానికి కేంద్రబిందువు. వాంకిడి మండల సరండి గ్రామపంచాయతీలోని నూతనంగా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కూడా అలాంటి విశిష్టతను సంతరించుకుంది. ఏళ్ల తరబడి భక్తుల నమ్మకాన్ని, విశ్వాసానికి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ ఆలయం, నేడు ప్రాంతీయ స్థాయిలో ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందుతోంది. గ్రామానికి ఏ సమస్య వచ్చినా, ఏ శుభకార్యం మొదలైనా, ముందుగా గుర్తుకొచ్చేది హనుమంతుని దర్శనం. అలాంటిది శ్రీ హనుమాన్ మందిరం ప్రారంభోత్సవం కేవలం ఒక పూజా కార్యక్రమం మాత్రమే కాదుడ అది గ్రామ ఐక్యతకు, భక్తి భావానికి, సామాజిక సమన్వయానికి ప్రతీకగా నిలుస్తోంది. హనుమంతుడు శక్తి, సేవ, విశ్వాసానికి ప్రతిరూపం శ్రీ ఆంజనేయ స్వామి భారతీయ సంప్రదాయంలో కేవలం ఒక దేవుడు మాత్రమే కాదు. ఆయన బలం, భక్తి, నిస్వార్థ సేవ, శీలం ఈ నాలుగు లక్షణాలకు ప్రతిరూపం. గ్రామీణ జీవితంలో హనుమంతుని పూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. రైతులు పంటల కోసం, యువత బలానికి ధైర్యానికి, కుటుంబాలు శాంతి కోసం, మహిళలు పిల్లల ఆరోగ్యం కోసం హనుమంతుని ప్రార్థిస్తారు. ఈ నమ్మకం గ్రామంలో తరతరాలుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా భక్తులు తమ జీవితాల్లో మంచి మార్పులు రావాలని, గ్రామానికి శాంత సమృద్ధి కలగాలని కోరుకుంటున్నారు. అందుకే ఆలయ కమిటీ ఈ కార్యక్రమాన్ని సాధారణ పూజగా కాకుండా పవిత్ర పుణ్యక్షేత్రం ఘట్టంగా అత్యంత అంగరంగ వైభవంగా మహోన్నత మహోత్సవ స్థాయిలో నిర్వహించేందుకు నిర్ణయించింది. తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది. తెల్లవారుజామున జరిగే శుభోదయ పూజతో కార్యక్రమాలు ప్రారంభ మవుతాయి. వేద పండితుల మంత్రోచ్చారణలు, గంటల నాదాలు, దీపాల వెలుగులు ఇవన్నీ కలసి ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తాయి. పంచా మృతాలతో అభిషేకం, నెయ్యి దీపారాధన, పుష్పాలంకరణ వంటి కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి. ఆలయ అలంకరణ భక్తి కళాత్మక రూపం ఈ మహోత్సవాన్ని పురస్కరించుకొని నూతన నిర్మించిన ఆలయాన్ని ముస్తాబు చేశారు. పూలతో, విద్యుత్ దీపాలతో చేసిన అలంకరణలు ఆలయానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. గ్రామస్తులే స్వయంగా ముందు కొచ్చి శుభ్రత పనులు నిర్వహించడం విశేషం. ఆలయం మనది అనే భావన గ్రామంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఫ్లెక్సీలు కాదు అవి భక్తి సందేశాలు గ్రామ ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కేవలం ప్రచారం కోసం కాదు. అవి భక్తి సందేశాలుగా నిలుస్తున్నాయి. హనుమంతుని వీరరూపం, ఆలయ చరిత్రకు సంబంధించిన చిత్రాలు, భక్తిని చాటే వాక్యాలు ఫ్లెక్సీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చాలామంది ప్రయాణికులు వాటి ముందు నిలబడి నమస్కరిస్తుండటం ఈ కార్యక్రమానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రభావాన్ని చాటుతోంది. హనుమంతుని పూజలో అన్నదానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానం భక్తుల మనసులను హత్తుకుంటోంది. గ్రామస్తులు తమ శక్తి మేరకు విరాళాలు ఇచ్చి ఈ అన్నదానానికి సహకరిస్తున్నారు. తిన్నవాడే కాదుడ పెట్టినవాడూ పుణ్యం పొందుతాడు అనే భావనతో ఈ సేవ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో యువత పాత్ర ప్రత్యేకంగా చెప్పుకోవాలి. స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఇది కేవలం మందిరం ప్రారంభోత్సవం పూజా కార్యక్రమం కాదు యువతలో బాధ్యత, సేవాభావాన్ని పెంచే ఒక పాఠశాలగా మారింది. గ్రామ ఐక్యతకు ప్రతీకగా మహోత్సవం కార్యక్రమం వల్ల గ్రామంలో ఐక్యత మరింత బలపడుతోంది. రాజకీయాలు, వర్గాలు, భేదాభిప్రాయాలు అన్నీ పక్కనపడి మనం అందరం హనుమంతుని భక్తులమే అనే భావన ప్రధానంగా నిలుస్తోంది. ఇలాంటి కార్యక్రమాలే గ్రామ సమాజాన్ని ఒకటిగా నిలబెడతాయని పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆలయానికి సంబంధించిన ఎన్నో అనుభవాలు భక్తుల నోట వినిపిస్తుంటాయి. ఆరోగ్య సమస్యలు తగ్గాయని, ఉద్యోగాలు వచ్చాయని, కుటుంబ కలహాలు తొలగాయని చెప్పే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ కథనాలు శాస్త్రీయ ఆధారాలు కాకపోయినాడ భక్తుల మనసుల్లో విశ్వాసాన్ని బలపరుస్తున్నాయి. ఈ దేవాలయం ద్వారా ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపును పొందుతోంది. పక్క మండలాల నుంచి కూడా భక్తులు వస్తుండటం గ్రామానికి మంచి పేరు తీసుకువస్తోంది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తిశ్రద్ధతో రండి శాంతియుతంగా పాల్గొనండిడ స్వామివారి ఆశీస్సులు పొందండి. మహోత్సవం ఒక రోజు జరిగే కార్యక్రమమే కావచ్చు. కానీ దాని ప్రభావం భక్తుల మనసుల్లో చాలా కాలం నిలిచిపోతుంది. భక్తి అనేది ఒక ఆచారం కాదు అది ఒక జీవన విధానం. ఆ జీవన విధానానికి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నేడు ఒక బలమైన చరిత్ర ఆధారంగా సరండి గ్రామపంచాయతీలో నిలుస్తోంది.

## మున్నూరు కాపులకు మంచిర్యాల మేయర్ పదవి ఇవ్వాల్సిందే



**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మున్నూరు కాపు అభ్యర్థులు, బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా ఐక్యంగా గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది అని పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ ఎన్నికల్లో ప్రజలు పైసల కోసమో, పార్టీ జెండాల కోసమో తమ ఓటును వృథా చేసుకోవద్దని కోరారు. బీసీ జనాభాలో అత్యధిక వాటా కలిగి, రాష్ట్ర రాజకీయాల్లో బీసీ వర్గాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న మున్నూరు కాపుల శక్తిని ఇకపై తక్కువ అంచనా వేయొద్దని అన్ని రాజకీయ పార్టీలకు హెచ్చరించారు. మున్నూరు కాపు అభ్యర్థులు పోటీలో ఉన్న స్థానాల్లో వారినే గెలిపించుకోవాలని, అలాగే మున్నూరు కాపు అభ్యర్థులు లేని స్థానాల్లో బీసీ అభ్యర్థులను ఐక్యంగా గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చి, బీసీల హక్కులను కాలరాస్తే అది బీసీ సమాజం సహించదని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో జనాభా, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం అన్న అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని మున్నూరు కాపులకు అన్ని పార్టీలు తప్పనిసరిగా కేటాయించాల్సిందే అని డిమాండ్ చేశారు. ఇది దయ కాదు , మున్నూరు కాపు సమాజానికి లభించాల్సిన న్యాయమైన హక్కు అని ఆయన మున్నూరు కాపు సమాజం పక్షాన గట్టిగా తెలిపారు.

## కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం సిబ్బందికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి నీడ, కుర్చీలు, త్రాగునీరు, భోజన వసతి కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు, సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించే సిబ్బంది ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానన్, తహసిల్దార్ రియాజ్ అలీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక క్షేత్రంలో గడపగడప ప్రచారం

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం చివరి రోజు సోమవారం సింగరేణి కార్మిక క్షేత్రంలో గడపగడప ప్రచారంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. శంకర్ రావు పాల్గొని, సింగరేణి కార్మిక వాడల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పాలనతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కాలనీల్లో మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ దీపాలు, కాలువలు, రేషన్ కార్డులు, విద్య, వైద్యం వంటి సదుపాయాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టిపిసిసి , ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి, ఐఎన్‌టీ యూసీ సెక్రటరీ జనరల్ జనప్రసాద్ ఆదేశాల మేరకు, అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ ఆశీస్సులతో,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34, 35, 36వ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అగల్ డ్యూటీ రాజు, అగల్ డ్యూటీ రాణి, మర్రి రాజమౌళి దంపతులకు మద్దతుగా ప్రచారంను నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోందని జె. శంకర్ రావు అన్నారు. ఆసియాలోనే నెంబర్ వన్ స్మశాన వాటిక, స్కూల్స్, కాలేజీలు, ఐటీ పార్క్, ఆటోనగర్, ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్, రోడ్ల విస్తరణ, హైవేలకు అనుసంధానం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. అదేవిధంగా సింగరేణి కార్మికుల



సమస్యలపై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనప్రసాద్ , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారితో చర్చించి కార్మికులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కార్మికుల ప్రధాన డిమాండ్లుగా ఉన్న మెడికల్ బోర్డు నిర్వహించి 95 శాతం ఇన్వాలిడేషన్ అమలు, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మాఫీ, మారు పేర్లపై ఉన్న విజిలెన్స్ కోర్టు కేసుల పరిష్కారం, సొంతింటి పథకంపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రభుత్వ పథకాలు, నిధులు మరింతగా అందుతాయని తెలిపారు. ఇతర పార్టీల మాయ మాటలను నమ్మవద్దని ఆయన కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గరిగ స్వామి, తిరుపతి రాజులు, ఏను రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, గోపాల్ రెడ్డి తదితర నాయకులు, సెంట్రల్ కమిటీ సభ్యులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి

**39వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూదరి సునీత ప్రభాకర్**

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూదరి సునీత ప్రభాకర్ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, తనను ఆశీర్వదించి గెలిపిస్తే డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. ప్రచారం చివరి రోజైన సోమవారం నాడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్ వ్యాప్తంగా విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొని, గతంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే, తమ నాయకుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల కాలంలో గతం లో కౌన్సిలర్ ఉన్న మున్సిపాలిటీ లో పస్తుతం డివిజన్ పరిధిలోని చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయడం, నాగదేవత కట్ట, మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణం, సింగరేణి ఉద్యోగులకు రేషన్ కార్డులు అందించడం, ప్రతి వీధిలో బోర్‌వెల్లు, మోటార్ల ఏర్పాటు, మహిళలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, మహిళలకు ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు సజావుగా నిర్వహించేందుకు బతుకమ్మ మెట్ల నిర్మాణం, నిరుపేద మహిళల వివాహాలకు ఆర్థిక సహాయం, పాత 39వ డివిజన్‌లో విద్యుత్ సమస్యల నివారణకు 13 కొత్త



ట్రాన్స్‌ఫార్మర్లు, పది కాలనీల్లో సుమారు 80 విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక తనను కార్పొరేటర్‌గా గెలిపిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులపై కూడా సునీత ప్రభాకర్ వివరించారు. బృందావన్ కాలనీ రోడ్ నెంబర్1లో కల్వర్టు నిర్మాణం, పోచమ్మ కట్ట నుంచి వచ్చే నీరు కాలనీల్లోకి రాకుండా డ్రైనేజీ ఏర్పాటు, ఫ్లైఓవర్ కింద నుంచి వచ్చే నీటికి తగిన పారుదల చర్యలు, సున్నంబట్టి వాడ ధరణి మెడికల్ షాప్ నుంచి తిలక్ నగర్ 60 అడుగుల రోడ్డువరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ వైడెనింగ్, సున్నంబట్టివాడ నాగదేవత కాలనీతో పాటు ఇతర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల పూర్తి చేయడం వంటి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా జ్యోతి నిర్మాణాల కోసం ఎమ్మెల్యే సహకారంతో ఎక్కువ నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని, డివిజన్‌లోని అన్ని కాలనీల్లో హరితహారం తరహాలో చెట్లు నాటిస్తామని హామీ ఇచ్చారు. కావున ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 39వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను కార్పొరేటర్‌గా గెలిపించి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని పూదరి సునీత ప్రభాకర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు.




# ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి

**జేఏసీ కన్వీనర్ రియాజ్ అహ్మద్ కార్మికులను పిలుపు**

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా ఇందారం వన్ గని వద్ద సోమవారం సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ తరపున సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జేఏసీ కన్వీనర్ రియాజ్ అహ్మద్ ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కార్మికులను పిలుపునిచ్చారు. ఇందారం వన్‌లో ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జేఏసీ కన్వీనర్ రియాజ్ అహ్మద్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, జేఏసీ ఆధ్వర్యంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐకే వన్ యూనిట్‌లో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ గేట్ మీటింగ్‌లో హెచ్ఎంఎస్, ఏఐఎఫ్టీయూ, టీఎన్‌టీయూసీ, టీఎస్‌యుఎస్, ఎస్జీకేఎస్, ఏఐఎఫ్యూ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ చేతుల మీదుగా మేనిఫెస్టో విడుదల

**ప్రజల మేలుకోరే సిపిఎం పార్టీని గెలిపించండి**



**వాంకిడి,పీబ్రవరి 9(ప్రజాజ్యోతి ):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 10 వార్డ్ అభ్యర్థి భారత్ జాడే గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నారు సిపిఎం పార్టీ మేనిఫెస్టో విడుదల చేసి అనంతరం భూపాల్ గారు మాట్లాడుతూలి 10 వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు త్రాగునీటి సమస్య రోడ్డు సమస్య మరియు పేదలకు ఇండ్లు లేక ప్రజలు బాధపడుతున్నారని అన్నారు సందీప్ నగర్ వినయక్ నగర్ కసబ్ వడి అనేక సమస్యలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు నుండి అధికారంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. తమ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు భవిష్యత్తులో చేసే పనుల గురించి మేనిఫెస్టో విడుదల చేసామన్నారు. మురికి కాలువలు సిసి రోడ్లు విధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు వార్డులో డ్రగ్స్ గంజాయి నిర్మూలించడానికి సదస్సులో ఏర్పాటు చేస్తామన్నారు వార్డులలో మెడికల్ క్యాంపులు ప్రతి నెల రెండు సార్లు ఏర్పాటు చేస్తామన్నారు రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు కోసం బాలింత మహిళల కోసం బ్లడ్ డొనేట్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తామన్నారు నిరుపేదలకు రేషన్ కార్డులు పింఛన్లు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం అందించే ప్రయత్నాలు చేస్తామని అన్నారు సందీప్ నగర్ లో క్రీడా మైదానంతో పాటు నిరుద్యోగ యువత చదువుకోవడానికి గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేసి నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం కేటాయించాలని ప్రజా సమస్యలపై కౌన్సిల్లో పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్ గేడం టీకానంద్ రాజేందర్ కోరంగ మాలాశ్రీ దుర్గం నిఖిల్ 10 వార్డ్ అభ్యర్థి భారత్ జాడే శ్రీకాంత్ గొల్లపల్లి వెంకటేష్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు



**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** రానున్న మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు రామ గుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు, అలాగే మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, చెన్నూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు, అలాగే ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ మరియు ఫలితాల ప్రకటన పూర్తయ్యే వరకు సెక్షన్ 163 అమల్లో ఉంటుందని సీపీ తెలిపారు. ఈ నిషేధాజ్ఞల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన చోటుచేసుకుంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, అటవీ అధికారులు, కేంద్ర బలగాలు, హోమ్ గార్డులు, ఎస్పీఓలకు ఈ నిషేధాలు వర్తించవని అన్నారు. చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని, అలాగే పోలింగ్ కేంద్రాల ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు వంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమన్నారు. తాత్కాలిక నిర్మాణాలైన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గంపై మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం కూడా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధంగా ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం చట్టవిరుద్ధమని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# తీర్థయాత్రికుల కోసం ప్రత్యేక రైళ్లు

**ఐఆర్‌సీటీసీ టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్**



**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తీర్థయాత్రలకు వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక టూర్ ప్యాకేజీ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉన్న జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి, రైల్వే శాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజీలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.వి. వెంకటేష్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుంచి మార్చి 21, ఏప్రిల్ 14 తేదీల్లో రెండు ప్రత్యేక ప్యాకేజీలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీగా మార్చి 21 నుంచి 28 వరకు దివ్య దక్షిణ యాత్ర జ్యోతిర్లింగ దర్శనం (ఎస్జడీబీ+53) నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు వంటి పుణ్యక్షేత్రాల దర్శనం ఉంటుందని తెలిపారు. టికెట్ ధరలు సాధారణ తరగతి 14 వేల 700, 3ఏసీ 22 వేల 300, 2ఏసీ 28 వేల 700గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రైలు సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా ప్రయాణం సాగుతుందని వివరించారు. రెండవ ప్యాకేజీగా ఏప్రిల్ 14 నుంచి 24 వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ( ఎస్‌సిజడ్‌బిజి 55) నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ఉజ్జయిని (మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్), ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమనాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) దర్శనం ఉంటుందని తెలిపారు. ఈ ప్యాకేజీకి సాధారణ తరగతి టికెట్ ధర 17 వేల 600, 3ఏసీ 26 వేల 700, 2ఏసీ 34 వేల 600గా ఉంటుందని తెలిపారు. ఈ రైలు సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, హజూర్ సాహిబ్ నాందేడ్, పూర్ణ మీదుగా కొనసాగుతుందని వివరించారు. ఈ రెండు టూర్ ప్యాకేజీల్లో రైలు ప్రయాణం, బస్సు సదుపాయం, హోటల్ వసతి, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్, టూర్ ఎస్కార్ట్ సేవలు, దర్శన స్థలాలకు రవాణా, ప్రయాణ భీమా వంటి సదుపాయాలు అదనపు ఖర్చు లేకుండా అందిస్తామని తెలిపారు. ప్రతి రైలులో 639 మంది ప్రయాణికులు ఉండగా, ప్రతి 70 మందికి ఇద్దరు సమన్వయకర్తలు అందుబాటులో ఉంటారని, ప్రతి కోచ్‌కు ఒక సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత కల్పించనున్నట్లు చెప్పారు. టికెట్లు బుక్ చేసుకోవాలనుకునే వారు వివరాల కోసం 9701360701, 9281030727, 92810 30759 నంబర్లను సంప్రదించవచ్చని, మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో గంజాయి విక్రేత అరెస్టు.

**మందమర్రి, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం మధ్యాహ్నం మందమర్రి పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారంతో అంగడి బజార్, శివాలయం రోడ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయిస్తున్న మహమ్మద్ సమీరుద్దీన్ అలియాస్ సమీర్ (21), అంగడి బజార్ నివాసిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి 165 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## కాగజ్‌నగర్ మండలంలో ఎరువుల దుకాణాల తనిఖీ

**ఎరువుల బుకింగ్ యాప్‌పై రైతులు, డీలర్లకు అవగాహన**

**కాగజునగర్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మండలంలో సోమవారం పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు మరియు ఎరువుల డీలర్లకు ఎరువుల బుకింగ్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. తనిఖీల సమయంలో డీలర్లు ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎరువుల బుకింగ్ యాప్‌లో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఏఈవోలు మరియు వ్యవసాయ అధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ాఅలాగే ఎరువుల స్టాక్ వివరాలను యాప్‌లో నిరంతరం అప్డేట్ చేయాలని డీలర్లకు తెలిపారు. ఎరువుల సరఫరాలో పారదర్శకత కోసం ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రేపటి నుంచి మండలంలోని ప్రతి రైతు వేదికలో ఎరువుల బుకింగ్ యాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.

## ప్రచారం ముగింపు రోజు హోరెత్తించిన 43 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి ఆడెపు శ్రీలత- రాజబాబు

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 43 వ డివిజన్ బీజేపీ పార్టీ అభ్యర్థి ఆడెపు శ్రీలత–రాజబాబు ప్రచారం చివరి రోజున జోరుగా తన ప్రచారాన్ని కొనసాగించి ఈ డివిజన్ ఓటర్లను ఆకట్టుకున్నారు . సోమవారం ప్రచారం ముగింపు రోజున 43వ డివిజన్‌లో డప్పులు, బ్యాండ్ మేళాలు, టపాకాయల మోతలతో పండుగ వాతావరణాన్ని తలపించేలా భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్ పరిధిలోని అన్ని వీధులలో పర్యటిస్తూ, ఓటర్లకు దండం పెడుతూ పలకరించారు. మీరు, మీ కుటుంబ సభ్యులు కమలం గుర్తుకు ఓటు వేసి తనను కార్పొరేటర్‌గా గెలిపించాలని ఓటర్లను ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆడెపు శ్రీలత రాజబాబు మాట్లాడుతూ, 43వ డివిజన్‌ను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ ప్రతి అడుగు ప్రజల కోసమేనని, ప్రతి మాట మార్పు కోసమేనని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి ఆధ్వర్యంలో కేంద్ర నిధులు కూడా డివిజన్ అభివృద్ధికి వచ్చేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మహిళలకు అండగా నిలుస్తానని, మంచిర్యాల పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి వర్షాకాలంలో డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో వరదల ముప్పు ఉన్న దృష్ట్యా, వాటికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. 43వ డివిజన్ ఓటర్లు వివేకంతో ఆలోచించి, తమకు నిజంగా మంచి చేసేవారు ఎవరో తెలుసని, బీజేపీ పార్టీ అభ్యర్థిగా తనను కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని తనకు పూర్తి నమ్మకం ఉందని ఆడెపు శ్రీలత రాజబాబు తెలిపారు.



## సమ్మెకు దూరంగా ఉండాలి.. మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ.



**మందమర్రి, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 12వ తేదీన కొన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12న ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా ఇందులో పాల్గొనాలని కోరుతున్నాయని తెలిపారు.అయితే, ఆ సమ్మె డిమాండ్లలో అత్యధిక భాగం సింగరేణి కార్మికులకు నేరుగా సంబంధించినవి కావని, అలాగే సింగరేణి యాజమాన్యం పరిధిలో పరిష్కరించగల అంశాలు కూడా కావని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థకు సంబంధించిన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పుడు సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం ఉందా అనే విషయాన్ని కార్మికులు ఆలోచించాలని అన్నారు.వివిధ కారణాల వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని తెలిపారు. ఈ సమయంలో లక్ష్య సాధనకు ప్రతిరోజూ జరిగే ఉత్పత్తి ఎంతో కీలకమని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలంటే నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక్కరోజు సమ్మె జరిగితే కంపెనీకి సుమారు రూ.77 కోట్ల ఉత్పత్తి నష్టం వాటిల్లుతుందని, కార్మికులు సుమారు రూ.12 కోట్ల వేతనాలను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. అలాగే ఒక్కరోజు సుమారు 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టం జరుగుతుందని వివరించారు.గత ఆర్థిక సంవత్సరం 202425లో సింగరేణి సంస్థ 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు లాభాల బోనస్, పీఎల్ఆర్ బోనస్లు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు సుమారు 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని, మిగిలిన 23 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన రెండు నెలలు ప్రతిరోజూ శ్రమించాల్సి ఉందన్నారు.కావున ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరై, సంస్థ లక్ష్య సాధనలో సహకరించాలని కార్మికులను ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, కేకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ (ఈ & ఎం) బాలాజీ భగవతి, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్‌తో మందమర్రి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేళ విద్యార్థులకు అండగా ఆర్యవైశ్య సంఘం



**దండేపల్లి, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** తాల్లపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు గౌరిశెట్టి శ్రీనివాస్ 45వ జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజును పురస్కరించుకుని శ్రీనివాస్ సామాజిక బాధ్యతగా తాల్లపేట హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని (ప్యాడ్లు, పెన్నులు) పంపిణీ చేశారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కటుకం శ్రీనివాస్, మల్యాల రమణయ్య, మల్యాల శ్రీనివాస్, కటుకం రాజేందర్, శ్రీనివాస్, కిష్టయ్య, అక్కినపెల్లి రమేష్, గునిశెట్టి చంద్రశేఖర్, శివ, యెలుగూరి వెంకటేష్, అనిల్, కొత్త రవి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గౌరిశెట్టి శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్యాతనపల్లి 17వ వార్డులో కాంగ్రెస్ జోరు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి :** క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు ఉత్సాహంగా సాగింది. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి చందనగిరి లావణ్య శ్రీనివాసుకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వార్డు అభివృద్ధి కోసం తమ సంకల్పాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన నడుస్తోంది. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తాం. 17వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం” అని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, పారదర్శక పాలన అందిస్తామని ప్రజలకు నమ్మకం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి చందనగిరి లావణ్య శ్రీనివాసును అధిక మెజార్టీతో గెలిపించి 17వ వార్డు అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 17వ వార్డులో కాంగ్రెస్ జోరు కనిపిస్తుండగా, ప్రజల తీర్పు ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.





## బాల్యవివాహాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణపై అవగాహన

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు, పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాబృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ప్రమాదాలు, బాల్యవివాహాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ నంబర్లు 1930, 100, 1098 వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, యువతలో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కానిస్టేబుల్ సురేశ్, కళాబృంద సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, ,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలోని రైతులు ఈ నెల 20 లోగా పత్తిని విక్రయించాలి

**జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్**

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తేదీలోగా తమ వద్ద ఉన్న పత్తిని తప్పనిసరిగా విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 202526 పత్తి సీజన్‌కు సంబంధించి కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లిస్తూ రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమకు సమీపంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో ఈ నెల 20వ తేదీ లోపు పత్తిని విక్రయించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర లబ్ధి పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి కోరారు.

## మందమర్రి పరిధిలో రోడ్డు ప్రమాదం భీమారం వాసి మృతి.

**మందమర్రి, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి ):** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం 09-02-2026 ఉదయం మందమర్రి జాతీయ రహదారి శివారులోని బురదగుడం గాంధారి మైసమ్మ వైన్స్ ఎదురుగా ఉదయం 6 గంటల 10 నిమిషాల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది.భీమారం గ్రామానికి చెందిన భూక్య భాస్కర్ ద్విచక్ర వాహనంపై సోమగూడెం నుండి మేడారం వైపుకు వెళ్తుండగా, బెల్లంపల్లి నుండి మంచిర్యాల వైపుకు అతివేగంగా, వెళ్తున్న హ్యుండై వెర్నా కారు వెనుక నుండి ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.సమాచారం అందుకున్న మందమర్రి ఎస్సై జీ నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవంపై పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నారు.



# తండ్రి బాటలో తనయుడి సేవలు

**నస్పూర్ ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** ప్రజల కష్టం చూసి నిద్రపోని మనసు ఆయనది.సాయం అడగకుండానే చేతిని అందించే తత్వం ఆయన సొంతం.తనదే అయినా,తనకు వ్యతిరేకమైనా అన్యాయం అనిపిస్తే నిలదీసే ధైర్యం ఆయన ఆయుధం.అలాంటి ప్రజానాయకుడు పత్తి గట్టయ్య భౌతికంగా మూడు సంవత్సరాల క్రితం మన మధ్య లేకుండా పోయినా మంచిర్యాల ప్రజల గుండెల్లో మాత్రం ఆయన ఇప్పటికీ బ్రతికే ఉన్నాడు.కాలం గడుస్తుంది.కానీ కొందరి పేర్లు కాలాన్ని దాటేస్తాయి.పత్తి గట్టయ్య అలా కాలాన్ని దాటిన నాయకుడు.2020 మంచిర్యాల కంట కన్నీరు పెట్టిన సంవత్సరం మంచిర్యాల కార్పొరేషన్ 3వ డివిజన్‌కు చెందిన పత్తి గట్టయ్య 2020లో అకాలమరణం చెందడం అది ఒక వ్యక్తి మరణం కాదుడప్రజల మధ్య తిరిగే ఒక ఆశ,ఒక భరోసా కూలిపోయిన క్షణం.ఆరోజు నుంచి ఈరోజువరకు 3వ డివిజన్‌లో ఎవరి ఇంట్లో కష్టం వచ్చినా"గట్టయ్య గారు ఉంటేడ" అనే మాట ఇప్పటికీ వినిపిస్తుంది.అంత లోతైన బంధం ప్రజలతో ఆయన పెంచుకున్నారు.నాన్న కలలు చచ్చిపోకూడదు అని ముందుకొచ్చిన వెంకటేష్ తండ్రి శరీరం లేకపోయినా ఆయన ఆశయాలు తన రక్తంలోనే ఉన్నాయని నిరూపించాడు వెంకటేష్."నాన్న ప్రజల కోసం బతికాడు ఆ సేవ నా చేతుల్లోనే కొనసాగాలి"అన్న ఆలోచన నుంచే పుట్టింది శ్రీ పత్తి చారిటబుల్ ట్రస్ట్.ఇది పేరుకే ట్రస్ట్ కాదుడకష్టాల్లో ఉన్నవారికి నిజమైన ఆశ్రయం.కరోనా లాంటి భయానక కాలంలో ప్రభుత్వం కూడా చేతులు ఎత్తేసిన పరిస్థితుల్లో వెంకటేష్ ముందుకు వచ్చాడు.కరోనా వల్ల చనిపోయిన కుటుంబాలకు అండగాహోం క్వారంటైన్‌లో ఉన్నవారికి భోజనం,నిత్యావసరాలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబాలకు సహాయంఏ ఫ్లెక్సీలు లేవు ఏ ప్రచారం లేదుడకేవలం మనసున్న సేవ మాత్రమే.అంతేకాదుడ3వ డివిజన్‌లోని కృష్ణాకాలనీలో400కు పైగా సీసీ రోడ్లు ప్రజల నడకకు గౌరవం ఇచ్చిన అభివృద్ధి. దేవాలయాలు,బతుకమ్మ,



నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ప్రజల సంబరాల్లో కూడా తన వంతు బాధ్యతగా నిలిచాడు.ప్రజలు నిశ్చయంగా అంటున్నారు "ఇతను గట్టయ్య గారి కొడుకు కాదుడగట్టయ్య గారే మళ్లీ వచ్చినట్టు ఉన్నాడు" అని. మామయ్య ఆత్మస్ఫూర్తితో రాజకీయాల్లోకి పత్తి ప్రకృతి ఇప్పుడు ఆ సేవా దీపాన్ని రాజకీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ముందుకొచ్చింది

**పత్తి గట్టయ్య కోడలు పత్తి ప్రకృతి.**

మంచిర్యాల కార్పొరేషన్ 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందు నిలబడుతోంది.ఇది పదవికోసం కాదుడపవర్ కోసం కాదుడమామయ్య చూపిన సేవా మార్గాన్ని కొనసాగించాలనే తపన. ఆమె అడుగుల్లో కనిపించేది ప్రచారం కాదు. బాధ్యత."ఒకసారి నమ్మండిడ జీవితాంతం మోసం చేయను"పత్తి ప్రకృతి వెంకటేష్ భావోద్వేగంగా మాట్లాడుతూ,"మామయ్య ఈ రోజు మన మధ్య లేడుడకానీ ప్రతి వీధిలో, ప్రతి ఇంట్లో ఆయన పేరు ఇప్పటికీ బ్రతికే ఉంది" అన్నారు.3వ డివిజన్‌నువికాసంలో ముందుండేలా చేయడమే తమ లక్ష్యమని,ప్రజల సమస్యలను ప్రజలవైపే నిలబడి పరిష్కరిస్తామని తెలిపారు. పదవులు వస్తాయిడ పోతాయిడకానీ ప్రజల గుండెల్లో స్థానం దొరికితే అదే నిజమైన విజయం.ఆ విజయాన్ని పత్తి గట్టయ్య ఇప్పటికే సాధించాడు.ఇప్పుడు అదే బాటలో పత్తి కుటుంబం ప్రజల ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తోంది.



## ప్రచారం చివరి రోజు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పలు డివిజన్లలో విస్తృతంగా ప్రచారం

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి ప్రచారం రోజు అయిన సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్న అబ్యార్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు .ఈ సందర్భంగా 16వ డివిజన్ (ముల్కల్ల)లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థి బియ్యాల త్రివేణి చేతి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా అ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో 20వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగవరపు వెంకటేశ్వర్లు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇదే సందర్భంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13, 14, 19, 38, 40, 53, 58 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు , తనయుడు చరణ్ రావు లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఆయా డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్ల, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## జక్కుల రాజుకు ప్రతిష్టాత్మక 'వెడ్డింగ్ బెస్ట్ ఫోటోగ్రఫీ' జాతీయ అవార్డు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి :** ఫోటోగ్రఫీ రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఉమా యాడ్స్ అధినేత జక్కుల రాజు జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. దేశంలోనే అతిపెద్ద ఫోటోగ్రఫీ బిజినెస్ నెట్వర్క్ అయిన 'ఫోటో ఫినా ఎక్స్పో' ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్లో నిర్వహించిన "ఫోటో పరివార్ ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డ్స్ -2026" వేడుకల్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. నగరంలోని ఎల్బీనగర్ కే.బీ.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రముఖ సినీ నిర్మాత భరద్వాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జక్కుల రాజుకు 'వెడ్డింగ్ బెస్ట్ ఫోటోగ్రఫీ' అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఒక కళగా మారిందని, సాంకేతికతను వాడుకుంటూ సృజనాత్మకమైన చిత్రాలను అందించడంలో జక్కుల రాజు చూపుతున్న ప్రతిభఅభినందనీయమని కొనియాడారు. మంచిర్యాల వంటి ప్రాంతం నుండి వచ్చి జాతీయ స్థాయి అవార్డును గెలుచుకోవడం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోటో టెక్ అభిమన్యు రెడ్డి, ఎడిట్ పాయింట్ రమేష్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కలర్ సతీష్, మఖిత్ బేగ్, వేణు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత జక్కుల రాజుకు జిల్లాలోని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.



## పద్య లీల గానహేల కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**మంచిర్యాల, 9, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా సీఎంఆర్ కాంప్లెక్స్‌లోని సుచిత్ర ఇన్ సెల్లార్‌లో సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ ఆధ్వర్యంలో "పద్య లీల గానహేల" కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు పొనకంటి దక్షిణామూర్తి విలక్షణమైన సాంప్రదాయ లలిత, జానపద, సినీ, గేయ, శాస్త్రీయ పద్య రాగావధానంతో ప్రేక్షకులను అలరించారు. ఆయన ప్రదర్శించిన పద్యాలు, గానాలు సాహిత్యాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సాహిత్య, కళా పిపాసకులు, కవులు, కళాకారులు, సాహితీకళాపోషకులు, అభిమానులు, హితులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి దుర్గం రాజేశం గౌడ్, ప్రచార కార్యదర్శి నోముల చంద్రశేఖర్తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సంగీతం, సాహిత్య సమ్మేళనంగా సాగిన ఈ పద్య లీల గానహేల కార్యక్రమం శ్రోతలకు మరపురాని అనుభూతిని అందించింది.





## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ డీసీసీ అధ్యక్షులు కె విశ్వప్రసాద్ రావు

**కెరమేరి పిబ్రవరి 9,ప్రజా జ్యోతి:** కెరమేరి కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మండలం కేంద్రంలో లోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ హైమద్ గారి జన్మదిన సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు గారు మరియు జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ గారు శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ ప్రజలకు సేవా చేస్తూ ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కారం చేస్తూ ముందుకు సాగుతున్న నాయకుడని వారు కొనియాడారు. వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషంతో ఉండాలని ఆశీర్వాదించారు. వారితో పాటు పంగిడి సర్పంచ్ ఆత్రం జాలింషా, ఆత్రం దత్తు తదితరులు ఉన్నారు.

# మున్సిపోల్స్ ప్రచారానికి తెరడ మైకుల గుప్‌చుప్!

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి అధికారికంగా తెరపడింది.గత కొన్ని రోజులుగా అభ్యర్థులు, నాయకుల ప్రసంగాలతో హోరెత్తిన వీధులు ఒక్కసారిగా నిశ్శబ్దంలోకి జారుకున్నాయి. మారు మోగిన మైకులు మూగబోయి, ప్రచార వాహనాల సందడి ఆగిపోయింది. ఈఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపీ తమ అభ్యర్థుల గెలుపుకోసం చివరి క్షణం వరకూ విశ్వ ప్రయత్నాలు చేశాయి.నాయకులు కాళ్లకు బలపం కట్టుకొని ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలు, భవిష్యత్ హామీలే ఆయుధాలుగా ప్రచారం కొనసాగింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,ఆయన సతీమణి, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కలిసి 60వ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,ఆయన తనయుడు విజిత్ 60వ డివిజన్‌లో పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారంలో పాల్గొన్నారు. టీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.క్యాతనప్లల్లి,చెన్నూరు మున్సిపాలిటీల్లో మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ,పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్ మహాశయులను విన్నవించారు. ఆయన ప్రచారం ఆయా ప్రాంతాల్లో ప్రజల్లో జోష్ నింపినట్టు కనిపించింది.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నస్పూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరై సభను విజయవంతం చేశారు.ఇక బీజేపీ పార్టీ కూడా ప్రచారంలో ఏమాత్రం వెనుకబడలేదు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు నలుగునూరి వెంకటేశ్వర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరెబెల్లి రఘునాథరావు, ఆయన సతీమణి కలిసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రతి డివిజన్, ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించారు. అలాగే మంచిర్యాలలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటన బీజేపీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.'బీసీల ఓట్లు బీసీలకే' అనే నినాదంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం తన పార్టీ అభ్యర్థుల తరపున మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి ప్రచారం చేశారు. ఆయన పర్యటన పార్టీ శ్రేణుల్లో ఉల్లాసాన్ని నింపింది.మొత్తంగా ప్రతి పార్టీ తమ అభ్యర్థుల గెలుపుకోసం అన్ని ప్రయత్నాలు చేసింది. ప్రచారానికి తెరపడినా,ఓటర్ల మనసుల్లో మాత్రం రాజకీయ చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల్లో ఓటర్ మహాశయులు ఏ పార్టీకి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది. ఫలితాలు ఎవరికి అనుకూలంగా వస్తాయన్నది వేచిచూడాల్సిందే.

## బేండారా సమీపంలో ఎడ్లబండిబైక్ ఢీ: యువకుడు మృతి

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ ఫిబ్రవరి 9 :** వాంకిడి మండలం బేండారా గ్రామం సమీపంలో సోమవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన నాగోసే పేంటు (35) ద్విచక్ర వాహనంపై గ్రామం నుంచి బయటకు వెళ్తుండగా ఈ విషాద ఘటన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం, ఎదురుగా వస్తున్న ఎడ్లబండి కనిపించకపోవడంతో బైక్ అదుపు తప్పి దానిని ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో పేంటు తీవ్రంగా గాయపడగా, ముఖ్యంగా తలకు బలమైన దెబ్బ తగలడంతో పాటు అధిక రక్తస్రావం జరిగింది. ఈ ప్రమాదంలో ఆయన సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో బేండారా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు కుటుంబానికి ఏకైక ఆధారమని గ్రామస్తులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామస్తులు వారికి సంతాపం తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.





20వ వార్షికోత్సవ సందర్భంగా ముత్యాల పోచమ్మను దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ తిమ్మాపూర్ లో గల శ్రీశ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ 20వ వార్షికోత్సవం జరుగుతున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జపటేల్ అమ్మవారినిసోమవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా వార్షికోత్సవ కార్యనిర్వాహణ ధార్మిక వేద పండితులు మహా చండీ ఉపాసకులు పాలెం మనోహర్ శర్మ ఆలయ అర్చకులు శరత్ శర్మలు ఆలయ కమిటీ మేళ తాళాలతో ఆహ్వానించగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మహా ఆశీర్వాదాలను అందించారు ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త కల్వకుంట్ల నారాయణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకరిస్తానని అమ్మవారి ఆశీస్సులు, ఖానాపూర్ పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ అధ్యక్షులు చింతపండు రవికుమార్ సభ్యులు అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల నాణ్యత పరిశీలన

**తిర్యాని ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):** రొంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లను సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ సీడం కృష్ణారావు హౌసింగ్ జై షాహిలు తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు పాటించి దృఢంగా నిర్మించుకోవాలని గుత్తేదారులు ఇండ్లను నాణ్యత తో కట్టాలని ఆయన వారికి సూచించారు ఇందిరమ్మ బిల్లులను సకాలంలో చెల్లించడం జరుగుతుందని త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు రానివారికి రెండో విడతలో అర్హులైన వారిని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామ పటేళ్లు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్టీ ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ, బలపరిచిన, కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఓటర్ మహాశయులను విజ్ఞప్తి

**.అల్లూరి లోకేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు.**

**వాంకిడి,పీబ్రవరి 9( ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పట్టణంలోని 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి రూప్ నార్ రమేష్ గారి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు, ముస్లిం మైనార్టీ, సోదరులు, ఎస్సీ,ఎస్టీ బీసీ వర్గాల ప్రజలు, మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ ఇంటింట ప్రచారంలో తిరుగుతూ ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నది కొత్తగా ఏర్పడినటువంటి ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఆసిఫాబాద్ తెలంగాణలో మోడల్ మున్సిపాలిటీగా, ఏర్పాటు చేయడానికి ఎన్నో నిధులను కేటాయించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ప్రజలు గుర్తించుకొని ఆ రెండు పార్టీలు చేసే తప్పుడు ప్రచారాలను ఓటరు మహాశయులు చెప్పి కొట్టాలని కోరుతున్నాం. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించి డ్రైనేజ్ వ్యవస్థను, రోడ్లను అభివృద్ధి చేసుకోవడంలో కృషి చేస్తామని,రెండవ దశ ఇంద్ర ఇంద్రమ్మ ఇండ్లు, ఇల్లు లేని ప్రతి పేద ప్రజలకు ఇస్తామని, పెన్షన్లో వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని, మహిళలను కాంగ్రెస్ పార్టీ లక్ష అధికారులు చేయడం లక్ష్యం తో ముందుకు వెళ్తున్నది. ఈ ఎన్నికల్లో ఛాలెంజ్ తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని కోరుతా ఉన్నాం. ఈ ప్రచార కార్యక్రమంలో. అభ్యర్థి రూపున రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజాసేవకే నిరంతర కృషిడ గోడిసెల సంధ్యారాణి రాజా రమేష్ దంపతుల సేవా యాత్ర



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి :** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గోడిసెల సంధ్యారాణి రాజా రమేష్ దంపతులు సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. రాజకీయాలకు అతీతంగా, మానవతా దృక్పథంతో జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక గ్రామాల్లో సేవలు అందిస్తూ "అన్నా అంటే నేనున్నాను" అనే నమ్మకాన్ని ప్రజల్లో నాటారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ కాకుండా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, అత్యవసర వైద్య సహాయం, విద్యార్థులకు పుస్తకాలు ఫీజులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స ఖర్చుల భారం తగ్గించడం, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత ఇవ్వడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారు. కష్టకాలంలో ముందుండి ఆదుకోవడమే నిజమైన ప్రజాసేవ అని వారు ఆచరణలో చూపుతున్నారు.

**సేవా కార్యక్రమాల విస్తరణ**

జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన, పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు, అనాథలు వృద్ధులకు అవసరమైన సామగ్రి పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలో ప్రతి వర్గానికీ చేరువ కావాలనే సంకల్పంతో దంపతులు సేవలను విస్తరించారు.

**-విద్యావంతుల నాయకత్వం అభివృద్ధికి దారితీసే మార్గం**

క్యాతనపల్లి 17వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా సంధ్యారాణి ప్రజల్లోకి వెళ్లి వార్డు అభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. "విద్యావంతులను గెలిపిస్తే పాలన పార దర్శకంగా ఉంటుంది. సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు లభిస్తాయి. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తాం" అని ఆమె పేర్కొన్నారు.

**-మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యం**

వార్డు పరిధిలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే తమ ప్రధాన అజెండా అని రాజా రమేష్ తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఇంటి సమస్య తమ సమస్యగానే భావిస్తామని స్పష్టం చేశారు.

**ప్రజల ఆశీర్వాదమే బలం**

ఇప్పటివరకు జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలే తమకు ప్రజల్లో విశ్వాసం తెచ్చాయని, బిఆర్ఎస్ పాలనలో క్యాతనపల్లి ఎంతో అభివృద్ధి చెందిందని అదే నమ్మకంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నామని దంపతులు పేర్కొన్నారు. రాజకీయ పదవులు లక్ష్యం కాదని, ప్రజాసేవే తమ ధ్యేయమని వారు స్పష్టం చేస్తున్నారు. క్యాతనపల్లి 17వ వార్డు ప్రజలు సంధ్యారాణి రాజా రమేష్ దంపతుల సేవలను గుర్తించి ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమ వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో సేవా పథంలో ముందుకు సాగుతున్న ఈ దంపతుల ప్రయాణం మున్సిపాలిటీ అభివృద్ధికి కొత్త దిశనిస్తుందన్నది ప్రజలు కోరు కుంటున్నారు. ఈనెల 11న జరిగే క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో 17వ వార్డు కౌన్సిలర్ కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని సంధ్యారాణి రాజా రమేష్ లు కోరారు

# ఎన్నికల హామీలు మరిచిన కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇంచార్జీ జాన్సన్ నాయక్

**ఖానాపూర్‌లో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ**

**ఖానాపూర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చివరి రోజైన సోమవారం ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఖానాపూర్ అభివృద్ధికి రూ.25 కోట్ల పనులు చేపట్టి అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను వెనక్కి తీసుకుని ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. రైతు బంధు, రైతు భరోసా, బోనస్ వంటి అంశాల్లో రైతులు నష్టపోయారని పేర్కొన్నారు.గ్యాస్ సబ్సిడీ, పెన్షన్ల పెంపు వంటి హామీలు కూడా అమలు కాలేదని ఆరోపించారు.వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడంతో ఒక్కో లబ్ధిదారుడికి భారీ బకాయిలు పెరిగాయని అన్నారు.విద్యార్థులకు స్కూటీలు, మహిళలకు బంగారం వంటి హామీలు కూడా నెరవేర్చలేదని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే సమగ్ర అభివృద్ధి జరిగిందనే విశ్వాసం ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని, ఖానాపూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ భూక్యా జాన్సన్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సాకారం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు





# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తాం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 9 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో కలిసి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలలో ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఓటర్ గుర్తింపు పత్రాల పంపిణీ పూర్తయ్యిందని, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని పేర్కొన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల కోసం పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు వీరా రెడ్డి, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ శంకర్, ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. రజాక్, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు మొరం అనుమతి - తాసిల్దార్ కలీం

**ప్రభుత్వ సెలవు రోజుల్లో తవ్వకాలు చేస్తే చర్యలు తప్పవు**

**నేరడిగొండ ఫిబ్రవరి 09 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలో ఆదివారం రోజున నారాయణపూర్ గ్రామంలో మొరం తవ్వకాలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మండల అధికారి తహసిల్దార్ కలీం కి ఫోన్ చేసి వివరణ కోరగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో మొరం తెచ్చుకోవడానికి పర్మిషన్ ఉందని అన్నారు, కానీ వర్కింగ్ రోజులలోనే మొరం తెచ్చుకోవాలని సెలవు దినంలో అంటే ఆదివారం రోజున మొరం తవ్వకాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని అన్నారు, అంతేకాకుండా ఎవ్వరు కూడా ఆదివారం రోజున ఇందిరమ్మ ఇళ్ల కోసం మొరం తవ్వకాలు చేయాలకూడదని అలా చేస్తే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్ల పేర్లతో ఎవరైనా అక్రమంగా మొరం తవ్వకాలు చేసిన అక్రమ మొరం రవాణా చేసిన వారి జెసిబిలను గాని ట్రాక్టర్లను గాని సీజ్ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# హోరా హోరీ గా ముగిసిన పుర పోరూ





**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** పురపోరు హోరాహోరీగా ముగి సింది. గత వారం రోజులుగా పోటాపోటీగా ప్రచారం నిర్వ హించిన నేతలు ఒక్కసారిగా మౌనంగా నిలిచారు. సోమ వా రం సాయంత్రం పురపోరుకు ప్రచారం ముగిసింది. గత వా రం రోజులుగా వార్డుల్లో పార్టీల నినాదాలు, పాటలు, మైకులు ర్యాలీలతో హోరెత్తిన ప్రచారం ఇక ముగిసింది.బల్దియా పోరు రసవత్తరంగా జరుగుతోంది. నే తలు పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. టికెట్లు లభిం చని నేతలు రెబల్స్ గా రంగం లోకి దిగి పార్టీలకు చుక్కలు చూపించారు. ఈసారి బల్ది యా పోరలో స్వతంత్ర అభ్యర్థు లు పెద్ద ఎత్తున రంగంలోకి ది గారు. పోలింగ్ తేదీ దగ్గర ప డుతున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్ష న్ మొదలైంది. గడప గడపకు,ఇంటింటి కి వెళ్లి ప్రచారం ని ర్వహించారు. ఈ సారి అన్ని పార్టీలు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం తో పెద్ద ఎత్తున మహిళలు కూడా రంగంలోకి దిగి తమ సత్తాచాటేందు కు పోటీ పడు తున్నారు. స్వతంత్ర అభ్యర్థు లు, పార్టీల రెబల్స్ అభ్యర్థులు తమ తమ సత్తా చాటు కునేం దుకు పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. టికెట్లు ఇవ్వని పార్టీలకు గట్టిగా బుద్ధి చెబు తామంటూ సవాల్ విసిరి గెలి చి చూపిస్తామని ప్రతిన బూని ప్రచారాన్ని తమదైన రీతి లో ని ర్వహించారు. అయితే ఈ బల్దియాని కూడా ఈ సా రి కైవసం చేసుకుంటామని ఆ పార్టీ నేతలు గంట పతంగా చె బుతున్నప్పటికీ అభ్యర్థులను తక్కువ స్థానాల్లో రంగంలోకి దింపడం పట్ల పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇక్కడ స్వతంత్ర అ భ్యర్థులు దాదాపు 46 మంది రంగంలో ఉన్నారు. ఇతరులు 18 మంది ఉన్నారు. అయితే బిజెపి స్వతంత్ర అభ్యర్థుల పై నమ్మకం పెట్టుకొని తక్కువ మంది పార్టీ అభ్యర్థులను రంగంలోకి దింపినట్లు తెలుస్తోం ది. ఈ బల్దియాను కైవసం చేసుకోవడానికి బిజెపి ఆచితూ చి అడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఇదే జిల్లాలో మరో మునిసిపాలిటీ అయిన ఖానా పూర్ ఇది కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ, అతి చిన్న ము న్సిపాలిటీ అని కూడా చెప్పవ చ్చు. ఇక్కడ కేవలం 12 వార్డు లు మాత్రమే ఉన్నాయి. ఈ 12 వార్డులలో కూడా అభ్యర్థు లు పోటాపోటీగా ఉన్నారు. ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి పార్టీలు 12 మంది చొప్పున తమ అభ్యర్థులను భ రిలోకి దింపగా ఇతరులు 14 మంది, స్వతంత్రులు 16 మం ది అభ్యర్థులు రంగంలో ఉన్నా రు. మొత్తం ఈ ఖానాపూర్ మున్సిపాలిటీలో 56 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా గిరిజన ప్రాంతమైన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బల్దియాలలో కూడా తమదైన రీతిలో అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఆసిఫాబాద్ బల్ది యాలో కేవలం 20 వార్డులకు గాను 19 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాగా 20 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి, బిజెపి నుంచి 18 మంది అభ్యర్థులు భరిలో ఉన్నారు. ఇదే జిల్లాలో చెన్నూర్ మున్సిపాలి టీలలో మొత్తం 18 వార్డులకుగాను 18 కాంగ్రెస్, 18 బి ఆర్ ఎస్, 18 బిజెపి స్థానాలలో పో టీ చేస్తుండగా ఇతరులు 15 స్థానాల్లో, స్వతంత్రులు 38 మంది పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇదే జిల్లాలో లక్షెట్టిపే ట మున్సిపాలిటీలలో ఉన్న మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 15 మం ది, బిఆర్ఎస్ పార్టీ నుంచి 14 మంది, బిజెపి నుంచి 14 మం ది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా ఇతరులు ఆరుగురు, స్వతంత్రులు 11 మంది ఎన్ని కల బరిలో నిలిచారు.

### బైంసా, ఆదిలాబాద్ మున్సి పాలిటీలపై ఎంఐఎం కన్ను

అదిలాబాద్ బైంసా మున్సిపా లిటీలపై ఏఐఎంఐఎం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మునిసిపాలిటీలపై ఎంఐఎం జెండా ఎగురవేయాలన్న పట్టుదలతో ఉంది. ఈ మేరకు కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలతో రహస్య ఒప్పందం కూడా కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇ టీవల ఆ పార్టీ అధినేత ఓవైసీ నిర్మల్, భైంసా అదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఈ రెండు బల్ది యాల పై జెండా ఎగురవేస్తా మని గంటాపతంగా చెప్పారు.

### తూర్పు జిల్లాలపై బిజెపి ఫోకస్

తూర్పు జిల్లా పై భారతీయ జనతా పార్టీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ జిల్లాలో ఉన్న మునిసిపాలిటీలను కైవసం చేసుకునేందుకు ఆ పార్టీ నడుంబిగించింది. మంచిర్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలతోపాటు ఒక కార్పొరేషన్ ఆసిఫాబాద్ జిల్లాలో రెండు మునిసిపాలిటీలను కైవసం చేసుకునేందుకు ఆ పార్టీ నేతలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విస్తృత ప్రచారం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో బిజెపి ఏమాత్రం బాగా వేయలేకపోయింది. ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్నగర్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోగా మంచిర్యాల జిల్లాలో మాత్రం పూర్తిగా వెనుకబడిపోయింది. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో తప్పకుండా విజేయడంకా మ్రోగించాలని పట్టుదలతో ముందుకెళ్ళింది. ఈ రెండు జిల్లాలలో ప్రచారానికి మహా రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు బిజెపి రాష్ట్ర నేతలు రంగంలో కి దిగి ప్రచారం నిర్వహించా రు.

### మంచిర్యాల కార్పొరేషన్ పై ప్రత్యేక ఫోకస్

ఇక పార్టీలన్నీ మంచిర్యాల కార్పొరేషన్ పై ప్రత్యేక పోకస్ పెట్టాయి. మంచిర్యాల మేయ ర్ స్థానం ను ఈసారి తప్పకుం డా కైవసం చేసుకోవాలని ప్ర ధాన పార్టీలు పోటీ పడుతు న్నాయి. ఈ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్ లు ఉ న్నాయి. ఈ 60 డివిజన్ లో కూడా 240 మంది కార్పొరేట ర్ల కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 59 వార్డు లకు, బిఆర్ఎస్ పార్టీ నుండి 58 వార్డులకు, బిజెపి నుంచి 58 వార్డులకు అభ్యర్థులు రంగంలో ఉండగా ఇతరులు 46 మంది, స్వతంత్రులు 19 మం ది ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ కార్పొరేషన్ పై ప్రధాన పా ర్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ము ఖ్యం గా బిజెపి ఈ కార్పొరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తె లుస్తోంది. దీనిని ఈ సారి కైవ సం చేసుకోవాలనే పట్టుతో ముందుకు కదులుతోంది. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాతూ ర్పులో బిజెపి అంతగా పట్టు లేకపోయినప్పటికీ ఈ మున్సిపల్ కార్పొరేషన్‌తో ఈ జిల్లాలో పట్టు సాధించాలని ఆ పార్టీ పట్టుదలతో ఉంది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై త ప్పకుండా ఈ సారి జెండా ఎగురవేస్తామన్న నమ్మకంతో ఆ పార్టీ నాయకులు పట్టుదలతో పోటా పోటీగా ప్రచారం నిర్వ హించారు.



## ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఆద్యాంతం ఉత్సాహభరితం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 9 ,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్2025-26 క్రీడల్లో భాగంగా నిర్మల్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు చివరి రోజు వాసవి వరల్డ్ స్కూల్ సమీపంలోని క్రీడా మైదానంలో ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దాదాపు 900 మంది క్రీడాకారులు, 120 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పీఈటీ సంఘాల బాధ్యులు, పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. కబడ్డీ, యోగా, టైక్వాండో, పవర్ లిఫ్టింగ్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, ఉషు, అర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, సేపక్ తాక్రా, మల్లఖంబ్, రెజ్లింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని జిల్లా క్రీడల అధికారి తెలిపారు.

## ప్రజావాణిలో రైతుకు నష్ట పరిహారం



**నేరడిగొండ ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి ):** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని లక్కంపూర్ గ్రామానికి చెందిన తులసి గోవింద్ రావు ఎద్దులు గత రెండు నెలల క్రితం తన పొలములో చేను పైనుంచి వెళ్లిన 11 కెవి వైరు తెగి ఎద్దుపై పడడంతో ఎద్దు అక్కడికక్కడే విద్యుత్ ఘాతానికి గురై చనిపోయింది. దీంతో నష్టపరిహారం కోసం గత వారంలో విద్యుత్ శాఖ వారికి దరఖాస్తు చేసుకోగా నష్టపోయిన రైతుకు సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణిలో అధికారులు మండల విద్యుత్ ఏఈ నాగేంద్రప్రసాద్ మరియు ఎంపీడీవో శేఖర్ బాధిత రైతుకు 40 వేల రూపాయల నష్టపరిహార లెటర్ని అందజేశారు. ఇందులో ఎంపీడీవో శేఖర్, ఏఈ నాగేంద్రప్రసాద్, లైన్మెన్ మురళి, లైన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## శివాలయంలో అన్నదానం



**సారంగాపూర్, ఫిబ్రవరి 09,ప్రజా జ్యోతి:** మండల కేంద్రం లోని ఊరగుట్ట శివాలయంలో దేవస్థానం లో గురు స్వామి లింగం గౌడ్ వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకొని అన్నదాన కార్యక్రమంలో శివ స్వాములు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నరు.

# నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు సమానమే

**ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు**

**ఖానాపూర్ లో ప్రభుత్వ భూమి లేకనే ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఉట్నూర్ మండలంలో కడుతున్నాం**

**ఖానాపూర్ మున్సిపల్ ను నందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత మాదే**

**నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తో పాటు కార్నర్ మీటింగ్ సోమవారం చివరి రోజు ప్రచారం నిర్వహించారు నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి పాల్గొన్నారు ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ నాకు ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని తేడా లేదని, నేను మీ ఖానాపూర్ నియోజకవర్గంలో పుట్టిన బిడ్డనని, నాకు అన్ని ప్రాంతాలు సమానమేనని అన్నారు. కానీ ప్రతి పక్షాలు ఇందిరమ్మ ఇంట్లో ఉండే మీ బిడ్డ ఎమ్మెల్యే అయ్యాడని నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్ ను ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వ భూమి లేకనే ఉట్నూర్ మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కానీ నాన్ లోకల్ నాయకులు, ఇక్కడి ప్రాంతంకు సంభందం లేని వ్యక్తి వచ్చి నాపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. కొందరు స్థాయికి మించి మాట్లాడుతున్నారని దమ్ముంటే వాళ్ల నాయకులను తడి బట్టలతో ఆలయానికి తీసుకురావాలన్నారు. ఖానాపూర్ మున్సిపల్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా, అభివృద్ధి చేసే బాధ్యత నాదని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. మున్సిపల్ లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు ఏ సమస్యలున్నా వాటన్నిటినీ పూర్తిగా మన ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ప్రభుత్వం మీద.. ఏ అభివృద్ధి చేయాలన్నా, ఏ సంక్షేమ కార్యక్రమాలు అందాలన్నా ప్రజల చల్లని దీవెనలు ఈ ప్రజా ప్రభుత్వంపై ఉండాలని కోరారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో 12 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మనస్ఫూర్తిగా దీవించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధికారంలో ఉన్న ప్రభుత్వం అభ్యర్థుల్ని గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

**ఎన్నికల ప్రచార సభలో మాజీకేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి**



**ఖానాపూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి అన్నారు సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో చివరి రోజు ఎన్నికల ప్రచార సభలో పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా స్థానిక శాసనసభ్యులు బొజ్జు పటేల్ ఉన్నారని పట్టణ అభివృద్ధి చెందాలంటే ఇతర పార్టీల జోలికి పోకుండా కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇవ్వాలన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు వడ్డీ రుణాలు ఇప్పటికే నెరవేర్చామని త్వరలోనే మిగితా హామీలు ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వంకు అండగా నిలవాలని కోరారు. నూతన వివిధ చేసుకోకుండా హస్తం గుర్తుకు వేయాలని ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ అచ్యుత్ రేమేష్ బాబు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ చైర్మన్ తోట సత్యం మండల పార్టీ అధ్యక్షులు దొనికెని దయానంద్ పట్టణ, ప్రజలు, మండల, పట్టణ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పట్టణాలు అభివృద్ధి

**రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ హుస్సేనీ**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే పట్ట ణాలు అభివృద్ధి చెందుతాయ ని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ హుస్సే నీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థుల తరపున ఆదిలాబాద్ బల్దియా ప్రచారంలో రాష్ట్ర వ క్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అ జ్మత్ హుస్సేని ఆదిలాబాద్ డి సీసీ అధ్యక్షుడు డా నరేష్ జా దవ్ తో కలిసి పాల్గొన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నిక ల ప్రచారం లో భాగంగా పట్ట ణంలోని 12 వ వార్డు అభ్యర్థి జాదవ్ శ్రావణ్ తరపున వాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మాత్ హుస్సేని, మాజీ డీసీసీ అధ్య క్షులు సాజిద్ ఖాన్ లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాలనీల లో రోడ్లు, నాలా లు అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి అంటే రాష్ట్రం లో అధి కారం ఉన్న కాంగ్రెస్ పార్టీ ని గె లిపించాలని అన్నారు. బీజేపీ కి బి టీం గా బిఆర్ ఎస్, సి టీం గా కొత్త పార్టీ పని చేస్తుందని, వాళ్లకి ఓటు వేస్తే బీజేపీ కి ఓ టు వేసినట్టే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాం గ్రెస్ అధ్యక్షులు బూర్గుల మల్లే ష్, ఏలేటి అశ్విన్ రెడ్డి, తుల అరుణ్, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్,యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, గుడిహత్నూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కరుణాకర్, తొడసం దౌలత్ రా వు, స్థానిక కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా పిఆర్టియు టిఎస్ సంఘం 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 9 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీ తోట నరేంద్ర బాబు గారు జెండాను ఆవిష్కరించారు. సంఘం వ్యవస్థాపకులు సామల యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# టీయూసీఐ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాజన్న



**సారంగాపూర్, ఫిబ్రవరి 09,ప్రజా జ్యోతి:** 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ల రాజన్న పిలుపునిచ్చారు.చించోలి (బి), కౌట్ల (బి) గ్రామాల్లోని బీడీ ఫ్యాక్టరీల్లో సోమవారం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తోందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బక్కన్న, కార్యదర్శి రామ్ లక్ష్మణ్, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో ఘనంగా పి.ఆర్.టి.యు.టి ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ పట్టణంలో పి ఆర్ టి యు టీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘ కార్యాలయంలో యూనియన్ ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్ వ్యవస్థాపకులు కీ.శే. సామల సదాశివ్ చిత్రపటానికి పూలమాలవేసి సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం మరియు పాఠశాల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తుందని సంఘ నిర్మాణం బలంగా ఉంటేనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరింపబడతాయని తెలిపారు. పి ఆర్ టి యు టి ఎస్ ఆవిష్కరణ సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నరసింహ స్వామి, గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, రాష్ట్ర బాధ్యులు , జిల్లా బాధ్యులు మండల బాధ్యులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన 70 మద్యం బాటిళ్లు స్వాధీనం

**విశ్వసనీయ సమాచారం మేర కు ఇంట్లో తనిఖీలు**

**ఎఫ్ ఎస్ టి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ లో ఇంటి యజమా నిపై కేసు**

**స్వాధీనం చేసుకున్న మద్యం విలువ దాదాపు రూ 7,699/**

**వన్ టౌన్ సిఐ బి సునీల్ కు మార్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** గత రాత్రి ఆదిలాబాద్ పట్టణం లోని కొత్త కుమ్మరివాడ కాలనీ లో జిల్లా పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మే రకు రామిలి పోశెట్టి ఇంటిలో ఎఫ్ ఎస్ టి బృందం ఆదిలా బాద్ వన్ టౌన్ పోలీసుల సం యుక్తంగా తనిఖీలు నిర్వహిం చగా, ఇతని ఇంట్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మ ద్యం నిల్వ ఉండగా 70 క్వార్టర్ బాటిల్స్ లభ్యమైనట్లు, వాటి విలువ 7,699/- గా ఉన్నట్లు, వన్ టౌన్ సీఐ బి సునీల్ కు మార్ తెలిపారు. ఎఫ్ఎస్ టి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎ న్నికల నిబంధనలు ఉల్లంఘిం చిన ఎంతటి వారినైనా ఉపేక్షిం చేది లేదని హెచ్చరించారు. జి ల్లా పోలీసులు నిరంతరం చెక్ పోస్ట్ లో ఏర్పాటుచేసి, మఫ్టీ బృందాలతో సైతం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలకు విరు ద్ధంగా ఇంటి లో మద్యం బాటి లు, బహుమతులు నిలువ ఉంచినట్లయితే ఇంటి యజ మానులపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.

# ఎన్నికల నియమాలు పాటించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ఆదిలాబాద్ పట్టణంలో ఎన్నికలను ప్రశాంతంగా, స్వే చ్ఛాయుతంగా నిష్పక్ష పాతం గా నిర్వహించేందుకు జిల్లా పో లీస్ శాఖ విస్తృత భద్రతా ఏ ర్పాట్లు చేపట్టింది. ఎన్నికల ప్ర వర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రజలు, రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల నియమా లను తప్పనిసరిగా పాటించా లని పోలీస్ అధికారులు సూ చించారు.



**ఎన్నికల సమయంలో పాటిం చాల్సిన ముఖ్య సూచనలు**

ఎన్నికలలో ఓటుకు మద్యం, నగదు, బహుమతులు ఇవ్వ డం లేదా స్వీకరించడం చట్ట విరుద్ధమని, సోషల్ మీడియా వేదికలలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే పోస్టులు, ద్వేష పూ రిత వ్యాఖ్యలు చేయరాదని, పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉండగా గుమికూడడం, ర్యాలీ లు నిర్వహించడం నిషేధం అని తెలిపారు. ఎన్నికల సమ యంలో శాంతి భద్రతలకు భం గం కలిగించే చర్యలు చేయరా దని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీట ర్లు 200 మీటర్ల పరిధిలో ఎ న్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూ చించారు. విజయోత్సవ ర్యా లీలు నిర్వహించడానికి అను మతులు లేవని పేర్కొన్నారు. ర్యాలీలలో టపాకాయలు పే ల్చరాదని, డీజేలకు అనుమ తులు లేవని, అక్రమ మద్యం, నగదు, బహుమతుల పంపిణీ పై ప్రత్యేక నిఘా బృందాలు త నిఖీలు నిర్వహిస్తున్నాయని అన్నారు. చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ ఎన్ని కల కోడ్ అమలుపై పర్యవేక్షణ కొనసాగుతోంది.

**అవగాహన కార్యక్రమాలు**

రాంనగర్, బొక్కలగూడ, అబ్దు ల్లా చౌక్ ప్రాంతాలలో ప్రజలకు ఎన్నికల నియమాలపై అవగా హన కార్యక్రమాలు నిర్వహించ బడినవి. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేం దుకు ప్రజల సహకారం అవస రమని పోలీస్ అధికారులు తె లిపారు.

ఎక్కడైనా అక్రమ నగదు, మ ద్యం, బహుమతుల పంపిణీ లేదా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పో లీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని, ఎన్నికల కోడ్ నియ మ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చ ర్యలు తప్పవని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరించింది. ప్రజల సహకారంతో ఎన్నికలను శాం తియుతంగా, పారదర్శకంగా నిర్వహించడం పోలీసుల ల క్ష్యమని అధికారులు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కు మార్, కె నాగరాజు పాల్గొన్నా రు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు విని యో గించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హ క్కు వినియోగించుకోని, జిల్లా లో వంద పోలింగ్ శాతం నమో దుకు భాగస్వాములు కావాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలు పునిచ్చారు. సోమవారం స్థాని క కలెక్టరేట్ సమావేశ మందిరం లో సీనియర్ సిటిజన్ లు, ది వ్యాంగులు, మాజీ సైనికుల సంఘాల ప్రతినిధులు, ఛాంబ ర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో ని ర్వహించిన (స్వీప్)ఓటరు చై త న్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవ స్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించాల ని కోరారు. ముఖ్యంగా వృద్ధ లు, దివ్యాంగులు, సమాజం లోని అన్ని వర్గాల వారు స్వ చ్ఛందంగా ఓటు వేసేలా ప్రోత్స హించడమే ఈ కార్యక్రమ ము ఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎ న్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎ న్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్ మాట్లా డుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యం త్రాం గం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు విని యోగించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఓటరు అవగాహనపై తెలంగాణ సాం స్కృతిక సారధి బృందం ప్రద ర్శించిన ఆటపాటలు అందరి నీ ఆకట్టుకున్నాయి.



## పదోతరగతి పరీక్షల్లో భయం వద్దు.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**ఇంపాక్ట్ ట్రైనర్ సీహెచ్ ప్రమోద్ కుమార్**

**మామడ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి):** పదో తరగతి పరీక్షలను భయంతో కాకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించడం సులభమని గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు, ఇంపాక్ట్ ట్రైనర్ సీహెచ్ ప్రమోద్ కుమార్ అన్నారు. సంకల్పమే సకల విజయాలకు మూలం అని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా జిల్లాలోని పలు పాఠశాలల్లో, ఇంటర్మీడియట్ కళాశాలల్లోనూ విద్యార్థు లకు ప్రేరణ కలిగించే కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నాడు. పరీక్షల పట్ల ఉన్న భయాన్ని విడిచిపెట్టి మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదివి పునశ్చరణ చేయాలని సూచించారు. ప్రతి అంశాన్ని అవగాహనతో చదివే విధానం, ముఖ్యమైన ప్రశ్నలను గుర్తించి సిద్ధమయ్యే మెలకువలను విద్యార్థులకు వివరిస్తున్నాడు. సానుకూల దృక్పథంతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరంగా శ్రమిస్తే విజయం తప్పక వరిస్తుందని ఆయన అన్నారు.



## పోటీ పరీక్షల అభ్యర్థులు పుస్త క పఠనంపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతు న్న అభ్యర్థులు ప్రామాణిక పు స్తకాల పఠనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్ లో ని ర్వహించిన ఫౌండేషన్ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో జనరల్ స్టడీస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రామాణిక పుస్తకాల అధ్యా యనం అభ్యర్థులకు సరైన మా ర్గదర్శకత్వం అందిస్తుందని చె ప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు స ద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్యం సాధించే దిశగా ప్రతి అభ్యర్థి ఆశావహ దృక్పథంతో ముందుకు సాగా లని, కష్టసమయాల్లో నిరాశ చెందకుండా పట్టుదలతో చద వాలని హితవు పలికారు. క్ర మశిక్షణతో శ్రమిస్తే భవిష్యత్తు లో ఉన్నత ప్రభుత్వ ఉద్యోగా లు సాధ్యమవుతాయని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి, బీసీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొం ది ఉద్యోగాలు సాధించిన పలు వురిని శాలువాలతో కలెక్టర్ స న్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రా జలింగం, డైరెక్టర్ ప్రవీణ్ కుమా ర్, ఫ్యాకల్టీ రమేష్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తది త రులు పాల్గొన్నారు.

# జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**సమస్యలుంటే హెల్ప్ లైన్ కి ఫోన్ చేయండి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ఖానాపూర్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ) :** జిల్లాలో ఫిబ్రవరి 11న జరిగే మూడు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో కోరారు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ నే ఇతరులు కూడా ఓటేసే విధంగా ప్రేరేపించాలన్నారు ఓటు మన జన్మ హక్కు అని దీన్ని ఎన్నికల్లో కచ్చితంగా వినియోగించుకొని ప్రజా ప్రతినిధుల పాలనకు ప్రజాస్వామ్యంగా మెలగాల్సిన అవసరం ప్రతి ఒక్క ఓటర్ పై ఉందని కలెక్టర్ అన్నారు జిల్లాలో నిర్మల్, బైంసా,ఖానాపూర్, మున్సిపాలిటీలో ఎన్నికలు జరగనున్నాయన్నారు హెల్ప్ లైన్ నెంబర్లు సద్వినియోగం చేసుకోండి జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్స్ ఏర్పాటు చేశామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు ఈ మేరకు నిర్మల్ మున్సిపాలిటీకి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7036661070 భైంసా మున్సిపాలిటీ 8466056568 అలాగే ఖానాపూర్ మున్సిపాలిటీకి 9949282528 నెంబర్లు కేటాయించడం జరిగిందని ఈ హెల్ప్ లైన్ ద్వారా సమస్యలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శ కంగా, ఎన్నికల సంఘం నిబం ధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. సోమ వారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూప ర్వైజర్లు, అసిస్టెంట్లకు నిర్వహిం చిన శిక్షణా కార్యక్రమంలో ఎ న్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్‌తో కలిసి ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్‌తో పా టు కౌంటింగ్ ప్రక్రియ కూడా అ త్యంత కీలకమని, కౌంటింగ్ సి బ్బందికి ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలని సూచిం చారు. ఏవైనా సందేహాలు ఉం టే శిక్షణలోనే నివృత్తి చేసుకో వాలని తెలిపారు. కౌంటింగ్ రోజున అభ్యర్థుల సమక్షంలో ప్రతి దశను వీడియో గ్రాఫీ చే స్తూ నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వ చ్చిన పక్షంలో ఎన్నికల సం ఘం నిబంధనల ప్రకారం డ్రా ద్వారా విజేతను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలోని 49 వార్డుల కౌంటింగ్ కోసం 49 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిం చారు. ఒక్కో వార్డులో సుమా రు 3000కు పైగా ఓట్లు ఉండే అవకాశం ఉన్నందున, మూడు నుంచి నాలుగు రౌండ్లలో లె క్కింపు పూర్తి చేయాలని ప్రణా ళికలు సిద్ధం చేసినట్లు తెలిపా రు. కౌంటింగ్ సిబ్బంది ఫిబ్రవరి 12న జరిగే రెండో విడత శిక్షణ కు, అలాగే 13న జరిగే కౌంటిం గ్ రోజున నిర్ణీత సమయానికి హాజరు కావాలని, గుర్తింపు కా ర్డులు తప్పనిసరిగా ధరించాల ని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్, నోడల్ అధికారులు మనోహర్, ఫణిం దర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, శిక్షకులు, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొ న్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే పట్టణాలు అభివృద్ధి

**మాజీ ఎంపీ సోయం బాపూ రావు**

**ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే నే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని మాజీ ఎంపీ సో యం బాపురావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మె ల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రా ష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు 33వ వార్డు కాంగ్రెస్ పా ర్టీ అభ్యర్థి సయ్యద్ మ‌హెబూ బ్ తరుపున ప్రచారం నిర్వ హించారు. మహిళలకు బస్సు ఉచితం, ఇందిరమ్మ ఇండ్లు, ని రుద్యోగులకు ఉద్యోగాలు ఇ చ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్క రు ఓటు వేసి మహేబూబ్ ని గెలిపించాలన్నారు.వార్డులో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థులనే గెలిపించాలని ఓట ర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.



# కేవైసీ అప్‌డేట్ చేయించుకోండి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** బ్యాంకింగ్ సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ఖా తాదారులు తమ కేవైసీ వివ రాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో "మీ కేవైసీని అప్ టు డేట్ ఉంచండి అంతరా యం లేని బ్యాంకింగ్ సేవలు పొందండి" అనే అవగాహన పోస్టర్లు, ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవైసీ అప్‌డేట్ చేయకపోతే ఖాతాలపై పరిమితులు విధిం చే అవకాశం ఉందన్నారు. ఆర్ బీఐ మార్గదర్శకాల మేరకు ఆధార్, పాన్, ప్రస్తుత చిరునా మా వంటి వివరాలను నిర్ణీత వ్యవధిలో బ్యాంకులకు సమ ర్పించాల్సి ఉంటుందని తెలిపా రు.కేవైసీ పేరుతో వచ్చే అపరి చిత లింకులు, ఫోన్ కాల్స్‌పై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్య క్తిగత వివరాలను బ్యాంకు శా ఖల్లో లేదా అధికారిక యాప్‌ల ద్వారా మాత్రమే అప్‌డేట్ చే యాలని తెలిపారు. జిల్లాలోని అన్ని బ్యాంకు శాఖల్లో అవగా హన పోస్టర్లు ప్రదర్శించి ఖాతా దారులకు సమాచారం అందిం చాలని అధికారులను ఆదే శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాం క్ మేనేజర్ ఉత్పల్ కుమార్, వివిధ బ్యాం కుల మేనేజర్లు, సిబ్బంది, అ ధికారులు పాల్గొన్నారు.



# బాధితులకు ఎల్లవేళలా అండ గా ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** పోలీసులు బాధితులకు ఎల్ల వేళలా అందుబాటులో అండ గా ఉండాలని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఆదేశించారు. ప్రతి సోమవారం పోలీసు ము ఖ్య కార్యాలయం లో ప్రజల స మస్యలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అందుబా టులో ఉంటూ సమస్యలను ప రిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే సోమ వారం జరిగిన ప్రజా ఫి ర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 13 ఫిర్యా దుదారులు విచ్చేసి, నేరుగా జి ల్లా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారు లకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి సమస్యల పట్ల బాధ్యతాయు తంగా వ్యవహరించాలని, ప్ర జా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి తగు న్యాయం చే యాలని సూచించారు. జిల్లా ఎస్పీ ని కలిసిన ఫిర్యాదుదారు లలో కుటుంబ సమస్యలు, భూతగాదాలు, పలు కేసుల పురోగతిపై సమస్యలు, భార్యా భర్తల సమస్యలు ఉన్నాయి. అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, కేసులను నమోదు చేసి చట్టప్రకారం చ ర్యలు తీసుకోవాలని తెలిపా రు. ప్రజలు అసాంఘిక కార్యక లాపాలపై, తమ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ కి 87126 59973 నెంబర్ ద్వారా వాట్సా ప్ మెసేజ్ రూపంలో సంప్రదిం చ వచ్చని అన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల వి భాగం అధికారిని జైస్వాల్ కవి త, సిబ్బంది వామన్ తదితరు లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికలను ప్రశాం త వాతావరణంలో పకడ్బందీ గా నిర్వహించాలని రాష్ట్ర ఎ న్నికల కమిషనర్ రాణి కుము దిని అన్నారు. సోమవారం సా యంత్రం హైదరాబాద్ నుండి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ మె సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరే ట్ విసి హాల్ నుండి పాల్గొన్న ఎన్నికల సాధారణ పరిశీలకు లు హన్మంత్ నాయక్ మాట్లా డుతూ జిల్లాలోని ఆదిలాబా దు మున్సిపాలిటీలో ఎన్నికల కు సంబంధించిన అన్ని ఏర్పా ట్లు పూర్తి అయినట్లు తెలిపా రు. ఎన్నికల నిర్వహణకు అవ సరమైన యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఓటర్ గుర్తింపు పత్రా ల పంపిణీ పూర్తయ్యిందని, ఎ న్నికల విధుల్లో పాల్గొనే సిబ్బం దికి అవసరమైన శిక్షణ అందిం చామని పేర్కొన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించు కునే లా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెప్మా పిడి సి.వి.ఎన్. రాజు, తదిత రులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలిస్తేనే పట్టణాలు అభివృద్ధి





**మాజీ ఎంపీ సోయం బాపూ రావు**

**ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే నే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని మాజీ ఎంపీ సోయం బాపురావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సయ్యద్ మహేబూబ్ తరుపున ప్రచారం నిర్వహించారు. మహిళలకు బస్సు ఉచితం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓటు వేసి మహేబూబ్ ని గెలిపించాలాన్నారు. వార్డులో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి అభ్యర్థులు గెలిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తేనే అన్ని రంగాల్లో పట్టణాలు అభివృద్ధి చెందుతాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం వార్డులు 19, 20, 42, 06, 47 లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ అంశాలను ప్రస్తావించారు. గాంధీ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను టోపుడు బండ్ల తొలగింపుతో శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. కాంగ్రెస్, ఏఐఎంఐఎం, బి ఆర్ ఎస్ పార్టీలు కలిసి ఎంఐఎం పార్టీని చైర్మన్ చేయడానికి కుట్ర చేస్తున్నాయని, ఎం ఐ ఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వధ శాలను పట్టణానికి 15 కి.మీ. దూరానికి తరలించామని, ఇప్పుడు కొన్ని పార్టీలు మళ్లీ పట్టణంలోకి తీసుకురావాలని చూస్తున్నాయని విమర్శించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత కొత్త విమానాశ్రయం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జ్ (ఆర్ యు బి), ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ బి) పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. తాను కృషి చేసి ఇటీవలే రూ.109 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయించానని చెప్పారు. అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. విధవలు, వృద్ధులు తదితరులకు సంబంధించిన పెన్షన్ల పెంపు అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తానని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌కు బిజెపి ఎమ్మెల్యే, బి జె పి ఎంపీ ఉన్నారని, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా గెలుచుకునే చారిత్రాత్మక అవకాశం ఉందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ కౌన్సిలర్లకు ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలని కోరారు. బీజేపీ నాయకత్వంలోనే ఆదిలాబాద్ పట్టణం అన్ని వార్డు అభివృద్ధి చెందుతుందని, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. చివరగా, ఆదిలాబాద్ భవిష్యత్తు, యువత ఉద్యోగాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని శ్రీ పాయల్ శంకర్ గారు ప్రజలకు పిలుపునిచ్చారు.






# సీఎం కప్పు జిల్లా స్థాయిలో మెరిసిన విద్యార్థినీలు

**9 మంది రాష్ట్రస్థాయికి ఎంపిక**

**కడెం, ఫిబ్రవరి 9, (ప్రజా జ్యోతి):** కడం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి గర్ల్స్ కి చెందిన తొమ్మిది మంది విద్యార్థీనీలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ శకుంతల తెలిపారు. ఈనెల 7 8 9 తేదీ లలో జిల్లా స్థాయి పోటీలు నిర్మల్ లో జరిగాయి. పాఠశాలకు చెందిన హరిప్రియ కబడ్డీ ,మేఘన, వాలీబాల్ టీమ్లకు కెప్టెన్ గా ఎన్నికై ఉత్తమ ప్రతిభ కనబరిచి సీఎం కప్ స్టేట్ లెవెల్ లెవెల్ కి సెలెక్ట్ అయ్యారు. సాఫ్ట్ బాల్ బేస్ బాల్ లలో లావణ్య ,గంగోత్రి, అక్షయ, మిన్ను , వినీత, అక్షిత ,రాజేశ్వరి, నిర్మల్ జిల్లా తరపున పాల్గొని రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపల్ శకుంతల, పి. ఈ.టి సునీత ,రాధ వైస్ ప్రిన్సిపల్ అమీనా, కళ్యాణి ఉపాధ్యాయ బృందం అభినందించారు. పై విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చదువుతో పాటు క్రీడలను సమానంగా ప్రోత్సహిస్తూ మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి



**కడెం,ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దస్తురాబాద్, కడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కడెం (బాలూరు) గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, భోజన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి భోజన నాణ్యత, సమయ పాలనపై ప్రశ్నించారు. వండిన ఆహారాన్ని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కడెం ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థుల్లో 115 మంది మాత్రమే హాజరై ఉండగా, హాజరు నమోదు తప్పుడు విధంగా చేయడంపై వార్డెన్ ను హెచ్చరించారు. దస్తురాబాద్ పాఠశాలలో పల్స్ యాప్ అప్ డేట్ చేయకపోవడం, నెట్‌వర్క్ కారణాలు చూపడం, తక్కువ మోతాదులో భోజనం అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పల్స్ యాప్ పనితీరు పై సమీక్షించి, సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.